KANCHARLA
మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 28 మే 2026 పేజీలు : 16

గూడూరులో పార్టీ కార్యకర్తలతో ఘనంగా మహానాడు

గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది రెండు రోజులపాటు మహానాడును నిర్వహించనున్నారు పార్టీ అబ్జర్వర్ గా విచ్చేసిన లక్ష్మీ టిడిపి పార్టీ జెండాను ఎగరవేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అబ్జర్వర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు ను ప్రారంభించారు విజయవాడలో జరుగుతున్న మహానాడు ను వర్చువల్ గా నాయకులు వీక్షించారు అబ్జర్వర్ లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో రాణించాలని నందమూరి తారక

గూడూరులో పార్టీ కార్యకర్తలతో ఘనంగా మహానాడు

గూడూరు (మనసులో మాట) మే 27:
నియోజకవర్గంలోని 11 క్లస్టర్ లు గూడూరు టౌన్, రూరల్ , చిల్లకూరు , కోట, వాకాడు, చిట్టమూరు నందు స్క్రీన్ లు పెట్టి వర్చువల్ మహానాడు నిర్వహణ మహానాడు కార్యక్రమాలకు హాజరై తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడంతో పాటు ఎన్టీఆర్ కు నివాళులర్పించిన గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్.నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ స్థాపించినప్పటి నుండి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఆస్తిలో సమాన హక్కు కల్పించారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలు డ్వాక్రా గ్రూపులు

మిగతా 2లో

రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రూ.15 లక్షల విలువైన రోడ్డు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి లు

- బస్ యాత్ర ద్వారా బ్లాక్ స్పాట్ ల గుర్తింపు . . భద్రతా చర్యలకు ఆదేశం
- రాష్ట్రంలో మొట్టమొదటిసారి -- 10,000 గంజాయి ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ వినియోగం
మహిళల భద్రత, ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన ధ్యేయంగా జిల్లా యంత్రాంగం కృషి
- తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు
రేడియం స్టిక్కర్ లు పంపిణీ
- రాత్రి ప్రమాదాల నివారణకు కీలక చర్య

బక్రీద్ సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

6లో

- శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహణకు ప్రత్యేక చర్యలు
- జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల

స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగాపని చేయాలి

-సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

ఉదయగిరి నియోజక వర్గంలో ఘనంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు

- 10 క్లస్టర్లలో వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహణ
- వింజమూరు, కలిగిరి, జలదంకి, కొండాపురంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా మహానాడు కార్యక్రమాలను వీక్షించిన టిడిపి శ్రేణులు
- చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో టిడిపి మరింత బలోపేతం : కాకర్ల సురేష్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 27

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రోలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా వీ=ఖ ఆడిటోరియంలో ఒక ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమ వివరాలు జతచేయబడ్డాయి. డాక్టర్ అంబేద్కర్ సిద్ధాంతాలు మరియు ఆయన చేసిన సేవలను గురించి ాణాజ ానా= డైరెక్టర్ ఉపన్యాసం ఇచ్చారు. డాక్టర్ అంబేద్కర్ పై వెలువడిన వివిధ పుస్తకాలతో కూడిన ఒక ప్రత్యేక పుస్తక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్, కంట్రోలర్, ణణలు, ఉద్యోగులు మరియు SC/ST సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గూడూరులో పార్టీ కార్యకర్తలతో ఘనంగా మహానాడు

మహానాడు అబ్జర్వర్ లక్ష్మి వెల్లడించారు.

రామారావు టిడిపి పార్టీ స్థాపన నుండి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని ఆయన బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తూ మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలకు పండుగ రోజు అని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు ఒక పండుగలాగా మహానాడు ను నేడు రాష్ట్రవ్యాప్తంగా చేసుకుంటున్నారని అనేక అంశాలను చర్చించి నిర్మాణాలు చేసి కష్ట పార్టీకి పంపడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు తానంకి నానాజీ ,బిల్లు చెంచురామయ్య ,రహీం ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,పార్టీ అనుబంధ సంఘ సభ్యులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రూ.15 లక్షల విలువైన రోడ్డు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి లు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 27

జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల పెంపును దృష్టిలో ఉంచుకుని రహదారిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి సేఫ్టీ కిట్లను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

బుధవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ రహదారి, పోలీస్ సిబ్బందికి రోడ్ సేఫ్టీ కిట్ లను జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, నేషనల్ హైవేస్ శాఖల సమన్వయం తో రోడ్డు ప్రమాదాల నివారణ పై గత కొన్ని నెలలుగా ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లో భాగంగా ఇటీవల బస్సు యాత్ర నిర్వహించి జిల్లా ఎస్పి తో కలసి బ్లాక్ స్పాట్ లను గుర్తించి, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 43 బ్లాక్ స్పాట్ లలో పనులు గుర్తించి 20 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను జూన్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రూ.15 లక్షల విలువైన రోడ్డు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి లుజాతీయ రహదారుల పై ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టే ప్రమాదం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవడానికి జాతీయ రహదారుల పై 11 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదాలకు గురి అయిన వారికి అత్యవసర వైద్య చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించేలించేందుకు వీలుగా వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు సేఫ్టీ వాహనాలకు అమార్చడానికి రూ.15 లక్షల విలువైన సేఫ్టీ కిట్ లను అందించడం జరిగిందని, ఇందులో రీఫ్లక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బటన్ లైట్ లు అందించడం జరిగిందని, వాహనాల తనిఖీ, అతి వేగం నియంత్రణకు ఈ పరికరాలు ఇవి. ఉపయోగ పడుతుందన్నారు. అదే విధంగా రహదారుల మరమ్మత్తుల సమయంలో ఉపయోగిం చడానికి అవసరమైన సేఫ్టీ ట్రాఫిక్ కోన్స్, రీఫ్లక్టివ్ టేప్స్ అందించడం జరిగిందన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా నిర్మూలన పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇందులో భాగంగా తనిఖీల ద్వారా పట్టుబడిన సుమారు 4,500 కేజి ల గంజాయిని ఇటీవల దహనం చేయడం జరిగింద న్నారు. గంజాయిని సరఫరా చేసినా, వాడినా, దాచి ఉంచినా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని, చట్టపరంగా తీసుకోవల సిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారి తిరుపతి జిల్లాలో సుమారుగా పదివేలకు పైచిలుకు గంజాయి ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ ను వినియోగిస్తునామన్నారు. ఈ కిట్ లను ఉపయోగించి మూత్ర పరీక్ష ద్వారా అనుమాని తులకు పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. 5 నిముషాల్లో ఫలితాలు రావడం జరుగుతుందన్నారు. సబ్ డివిజన్ ల పరిధిలో ఈ కిట్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.

గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలో గంజాయి, రౌడీ షీటర్లు, ఎర్రచందనం పై సుమారు 37 పిడి కేసు లు నమోదు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు మహిళల రక్షణ, లా అండ్ ఆర్డర్, ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టడం పై ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన ఈ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం అహర్నిశలు పని చేస్తుందన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పని చేస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా మీదుగా అనేక ప్రధాన రహదారులు ఉన్నాయని, తిరుమల పుణ్యక్షేత్ర సందర్శనకు దేశవ్యాప్తంగా ప్రతి రోజూ లక్షలాదిగా భక్తులు తిరుపతికి వస్తుంటారని, ఈ కారణంగా రోడ్డు ప్రమాదాల ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేయడం జరుగుతున్నదన్నారు. ఇటీవల బస్సు యాత్ర చేసి ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఇప్పటివరకు గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రతా చర్యలు పూర్తి చేశామని తెలిపారు. రాత్రి పూట రోడ్డు పై ఆగి ఉన్న వాహనాల ఢీకొట్టే ప్రమాదం ఉన్నందున వీటిని తరలించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. తాగి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించే వాహనా లను కట్టడి చేయడం జరుగుతున్నదన్నారు. హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలను నడపాలని సూచిస్తున్నామన్నారు. వాహనాలకు రేడియం స్టిక్కర్ లు లేని కారణంగా రాత్రి పూట ఆగి ఉన్న వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల శ్రీకాళహస్తి వెస్ట్ బెంగాల్ నుండి వస్తున్న ఆంబ్యులెన్స్ ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడం వలన 5 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇటువంటివి జరగకుండా పోలీస్ సిబ్బందికి రేడియం స్టికర్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్ని పెట్రోల్ బ్యాంక్ ల వద్ద కూడా ఆగి ఉన్న ట్రాక్టర్ లకు రేడియం స్టికర్లు ఉన్నాయా లేవా చూసి స్టికర్లు వేయించాలని సూచించామన్నారు. చట్టాలు, జరిమానాల ద్వారా కాకుండా వాహనదారుల్లో మార్పు ద్వారానే ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. రోడ్డు ప్రయాణించే ప్రతి వ్యక్తి కుటుంబం సురక్షితంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై, వాహనాలను అతివేగంగా నడిపే వారి పై, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నెంబర్ ప్లేట్ లు సరిగా లేకుండా ఉన్న వాహనాలను గుర్తించామని, ఈ వాహనాలు అపహరణకు గురి అవుతున్నాయని, వీటిని దొంగిలించిన వ్యక్తులు చట్ట వ్యతిరేక చర్యల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్టిఏ అనుమతించిన విధానంలో మాత్రమే నెంబర్ ప్లేట్లు వాడాలని కోరారు. నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవి మనోహరాచారి, ఎస్ఈ ఆర్ అండ్ బి రాజానాయక్, డిఎస్పి లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి నియోజక వర్గంలో ఘనంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు

నెల్లూరు జిల్లా బ్యూరో /కలిగిరి (మనసులో మాట)మే 27 :నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజక వర్గంలో మహానాడు వేడుకలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని మొత్తం 10 క్లస్టర్లలో వర్చువల్ గా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ లలో మహానాడు కార్యక్రమమును తిలకించే విధంగా అన్ని మండలాలలో ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు. వింజమూరు, కలిగిరి, జలదంకి, కొండాపురం మండలాలలో ఏర్పాటు చేసిన వర్చువల్ మహానాడు క్లస్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా పరిశీలించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రసారమైన మహానాడు కార్యక్రమాలను, తీర్మానాలను, సిద్ధాంతాలను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించి, ఆమోదించారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమ ప్రాంగణాలు పసుపు జెండాలతో కళకళలాడగా, టిడిపి శ్రేణుల నినాదాలతో ప్రాంతమంతా మారుమోగాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ...“1983లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే మహత్తర సంకల్పంతో, ‘సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు’ అనే మహోన్నత నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. రాజకీయాల్లో సామాన్యుడికి గౌరవం తీసుకువచ్చిన మహనేత ఎన్టీఆర్ పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేశారనీ, అలాగే “ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసిన నాయకులు పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నీ, ఆధునిక సాంకేతికత, అభివృద్ధి, పారదర్శక పాలనతో తెలుగువారి ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత చంద్రబాబు నాయుడు దే అని అన్నారు. టిడిపి అంటే క్రమశిక్షణకు ప్రతీక. కార్యకర్తే పార్టీకి వెన్నెముక. కార్యకర్తల కష్టమే పార్టీ బలానికి మూలాధారం.

అలాంటి కార్యకర్తలను గౌరవించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ” అని ఎమ్మెల్యే

పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలి!!!

టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్!!!

ముదిగుబ్బ మే 27 మనసులో మాట ,ముదిగుబ్బ మండలం, మలక వేముల క్రాస్ రాధాకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో క్లస్టర్ నెంబర్ 3 లో జరుగుతున్న వర్చువల్ మహానాడు కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. పరిటాల శ్రీరామ్ విచ్చేయడం తో మహానాడు కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ మహానాడు యొక్క ఉద్దేశం గురించి రాష్ట్ర ప్రభుత్వ గురించి ఈ నియోజకవర్గ గురించి ఇక్కడ పడుతున్న ప్రజల ఇబ్బందుల గురించి వివరిస్తూ వాటిని అధిగమించాల్సిన ప్రణాళికలను వివరించి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీని సమన్వయంతో ముందుకు నడిపించాలని సూచించారు. భారీ ఎత్తున కార్యకర్తలు రావడం ఇక్కడ అరేంజ్మెంట్ చాలా భారీ ఎత్తున చేశారని పరిటాల శ్రీరామ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ బాబు, కోట్ల బాబి ,నాగిరెడ్డి, నరసింహా యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ బక్రీద్ అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు. అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 27
త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ బక్రీద్ అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారులి. ఈద్ అల్–అదా (బక్రీద్) పండుగ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబానికి శాంతి, సామరస్యం, సంతోషం, మంచి ఆరోగ్యం తీసుకురావాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అల్లా అనుగ్రహంతో మన జీవితాల్లోని అన్ని సమస్యలు తొలగిపోయి, సమాజంలో మత సామరస్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రేమాభిమానాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ సుగవాసి ప్రసాద్ బాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను పరిశీలించిన జెసి కోనంకి గోవిందరావు

ఎలక్ట్రో మ్యాపింగ్ 2002ను అనుసరించి

వెంకటగిరి 27 (మనసులో మాట):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2002 ఓటరు జాబితా ను అనుసరించి 45 సంవత్సరాల లోపు ఉన్న ఓటర్లను వారి పిల్లలను తల్లిదండ్రులతో మ్యాపింగ్ చేసే విధానాన్ని బుధవారం వెంకటగిరి పట్టణంలోని నాలుగో వార్డు కుమ్మర మిట్ట, ఆరో వార్డు ఎన్టీఆర్ కాలనీ ప్రాంతంలో తిరుపతిజిల్లా జాయింట్ కలెక్టర్ కోనంకి గోవిందరావు బూత్ లెవెల్ ఆఫీసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇన్టిట్యూ రివిజన్ ద్వారా ఎలక్ట్రో మ్యాపింగ్ నిర్వహించడం జరుగుతుంది ఒక ఓటరు తన పిల్లలు 45 సంవత్సరాల లోపు ఉన్నవారు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న వారి తల్లిదండ్రుల ఓటరు మ్యాపింగ్ తో మ్యాపింగ్ చేయడం జరుగుతుందని దాని వలన ఒక వ్యక్తికి రెండు ఓట్లు లేకుండా చెక్ పెట్టొచ్చు, అలాగే దేశంలో ఎక్కడున్నా ఈ మ్యాపింగ్ ద్వారా కనుక్కోవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ జరుగుతుందని ఈ మ్యాపింగ్ త్వరగా బి ఎల్ వో లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నాయక్, వెంకటగిరి తాసిల్దార్ శిరీష, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, మున్సిపల్ కమిషనర్ కిరణ్, బి ఎల్ వోలు మల్లికార్జున, వెంకటేష్, మురళి తదితరులున్నారు.

వి ఎస్ ఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు వడ్లమూడి శ్రీనివాసులు నాయుడు 15వ వర్ధంతి సందర్భంగా పీలేరు అన్నా క్యాంటీన్‌లో అన్న దానం.

అన్నార్తులకు స్వయంగా వడ్డించిన ఆయన సతీమణి మాధవి మరియు విద్యా సంస్థల సిబ్బంది

మనసులో మాట మే 27
పీలేరులోని వి ఎస్ ఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు వడ్లమూడి శ్రీనివాసులు నాయుడు 15వ వర్ధంతి సందర్భంగా అన్నా క్యాంటీనులో బుధవారం ఆయన సతీమణి, ఆచీ విద్యాసంస్థల కరస్పాండెంట్ వడ్లమూడి మాధవి నేతృత్వంలో అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వడ్లమూడి శ్రీనివాసులు నాయుడు గారు సామాజిక సేవా కార్యక్రమాలలో ఎప్పుడు ముందు ఉండేవారని, ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన వర్ధంతి సందర్భంగా పేదలు, కార్మికులు, సామాన్యులకు కాసింత భోజనం పెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. దాదాపు వేయి మంది ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఆరగించారు. విద్యాసంస్థల ప్రయత్నాన్ని పలువురు అభినందించారు. తమ కుటుంబంలోని ముఖ్యమైన సందర్భాలను పేదల మధ్య జరుపుకోవడం మంచి

సంప్రదాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత వసంతాల రాజా విఎస్ఎన్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

ముస్లిం సోదరులందరికి బక్రీద్ శుభాకాంక్షలు

– మంత్రి ఆనం, మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్

నెల్లూరు జిల్లా బ్యూరో(మనసులో మాట)మే 27:
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికి రాష్ట్ర కేబినెట్ మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ ఒక ప్రకటనలో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ దేవుని పై విశ్వాసం ఉంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని, తమకు ఉన్నదాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఆనందంగా జీవించాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చే పండుగ బక్రీద్ – మంత్రి పొంగూరు నారాయణ

సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ ఆనందంగా జీవించాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చే పండుగ బక్రీద్ అని రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికి మంత్రి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా

ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం – జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల

జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, జిల్లాలోని ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండి అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని సామూహిక ప్రార్థనలకు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబైన శ్రీ శ్రీ శ్రీ హజరత్ జమాలుల్లా ఈద్గా..

- ఉదయం 7.30 కి మత గురువు సర్కాజీ సర్పుద్దీన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు...
- ఉదయం 7 గంటలకే ఈద్గాకు చేరుకోవాలని ముస్లిం,మైనార్టీ సోదరులకు సూచన
- ముస్లిం,మైనార్టీ సోదరులకు ఈద్గా కమిటీ తరపున ముందస్తు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపిన బెపారి మహమ్మద్ ఖాన్

అన్నమయ్య బ్యూరో మనసులో మాట మే 27

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయచోటి ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు బెపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. ఈద్గా ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఒజుఖన,త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

ప్రార్థనా స్థలంలో పరిశుభ్రత,నీటి సదుపాయం ఏర్పాట్లను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు....

మహానాడు విజయవంతం

గంగాధరనెల్లూరు, మే 27 (మనసులో మాట):గంగా ధరనెల్లూరు నియోజక వర్గం వెదురుకుప్పం మండలంలోని దేవలంపేట గ్రామం నందు ఈ రోజు టిడిపి పార్టీ క్లస్టర్-4 మహానాడు మొదటిరోజు కార్యక్రమం, నియోజ కవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం ముందు కొత్తగా నిర్మించిన రైతు సొంత గేటును ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామయ్య, నియోజకవర్గ పరిశీలకులు జయ ప్రకాష్ గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జయంతి గుండయ్య, సీనియర్ నాయకులు గురుసాల కిషన్ చంద క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరమణారెడ్డి, నియోజక వర్గ వాణిజ్య విభాగా అధ్యక్షుడు చాణిక్య ప్రతాప్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మరకాల కుప్పం సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావిల్ల వెంకటాద్రి నాయుడు, యువ నాయకుడు సతీష్ నాయుడు, వార్డ్ మెంబర్ పయని, బూత్ కన్వీనర్ బొగ్గుల పవన్ కుమార్, షణ్ముగం, కుపేంద్ర పచ్చికాపలం గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, భాస్కర్ యాదవ్ రాజశేఖర్ వర్మ, శివరాం యాదవ్, పుల్లూరు సుధాకర్ రెడ్డి జై చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, కావలి మురళి మోహన్, రాజాజీ, చంద్రబాబు నాయుడు, క్రాంతి, శంకరయ్య, శ్రీరాముల నాయుడు, నరసింహారెడ్డి చిన్నంరెడ్డి, నాగిరెడ్డి, లోకేష్ యాదవ్, మురళీమోహన్ రెడ్డి, లోక, తిరుపాల్, తిరుమల్ రెడ్డి, దిలీప్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో బక్రీద్..

అన్నమయ్య జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ..

అన్నమయ్య బ్యూరో మనసులో మాట , మే 27: త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో, అత్యంత వైభవంగా జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని ఎస్పీ గారు వెల్లడించారు. పండుగ వేళ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లాలోని పోలీస్ అధికారులను సిబ్బందిని ఆయన ఆదేశించారు.జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని, ముఖ్యంగా సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, మొబైల్ పెట్రోలింగ్ వాహనాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల్లో భద్రతాభావం కల్పిస్తున్నామన్నారు. పండుగ పూట ఎలాంటి అపోహలకు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు.

మరోవైపు సామాజిక మాధ్యమాలపై పోలీస్ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ ఉంచిందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక వేదికల్లో సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా గానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా గానీ అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇందుకోసం సోషల్ మీడియా విభాగాన్ని 24 గంటల పాటు అప్రమత్తం చేశామన్నారు. పండుగ రోజున ప్రార్థనా స్థలాలు, రద్దీగా ఉండే ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేస్తున్నామని, ప్రజల వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి వివరించారు.

సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు పడవ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి

నెల్లూరు బ్యూరో(మనసులో మాట) మే 27:జిల్లా పరిధిలో కావలి నియోజకవర్గం, బోగోలు మండలం జువ్వలదిన్నె ఆరిచార్ల బంగారుపాలెం గ్రామానికి చెందిన తుపిలి బాలమురళి, కుమారి గోవిందు అనే ఇద్దరు మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లి మృతి చెందారు.

వీరు బుధవారం తెల్లవారు జామున చేపల వేటకు సముద్రంలోకి వెళ్లగా, సముద్రంలో ఈదురుగాలులు, బలమైన అలల ధాటికి పడవ బోల్తా పడిన ప్రమాదంలో ఇరువురు మత్స్యకారుల మృతి చెందారు. నెల్లూరు జిల్లాలో మత్స్యకారుల పడవలో బోల్తా పడి వ్యక్తులు మృతి చెందిన ఘటనపై మంత్రి అచ్చెం నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాధ్యత మర్చిపోయారు కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కింజారపు అచ్చెం నాయుడు పేర్కొన్నారు.

ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జనాభా గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలి

అన్నమయ్య బ్యూరో మనసులో మాట , మే 27:
ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జిల్లాలో జనాభా గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాయచోటి డివిజన్‌లోని గాలివీడు, రామాపురం మండలాల్లో జరుగుతున్న జనాభా గణన-2026 ఎన్యుమరేషన్ ప్రక్రియను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జనాభా గణన పూర్తిచేసిన గృహాలకు వేసిన డోర్ నెంబర్లు, నమోదు చేసిన వివరాలు, ఆన్లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు. అలాగే సంబంధిత కుటుంబ సభ్యులను నేరుగా అడిగి వివరాలను ధ్రువీకరించుకున్నారు.అలాగే ఖాళీగా ఉన్న మరియు తాళం వేసిన గృహాలను ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్, ఆ గృహాలపై చుట్టుపక్కల వారిని అడిగి సమాచారం సేకరించారు. గాలివీడు మండలంలో బ్లాక్ నంబర్లు 47, 48 మరియు రామాపురం మండలంలో 47వ బ్లాక్ పరిధిలో పలు గృహాలను తనిఖీ చేసి, డోర్ నెంబర్లు మరియు యాప్‌లో నమోదైన సమాచారాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఎన్ని ఖాళీ గృహాలు, తాళం వేసిన గృహాలు ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, గాలివీడులో 2147 ఖాళీ, 55 తాళం వేసినవి, రామాపురం మండలంలో 1620 ఖాళీ, 76 తాళం వేసిన గృహాలు ఉన్నట్లు తాసిల్దార్లు వివరించారు.
మండలాల్లో నమోదైన ఖాళీ, తాళం వేసిన గృహాలపై మరోసారి పునఃపరిశీలన నిర్వహించి, అవసరమైతే సమాచారాన్ని తిరిగి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్క్రిపెన్సీలు గుర్తించిన ప్రాంతాల్లో నాలుగు రోజులలోపు పూర్తి స్థాయిలో సవరణలు చేపట్టాలని సూచించారు. ఎటువంటి ఇళ్లు లేదా సంస్థలు జనాభా గణనలో మిస్ కాకుండా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పలు అంశాలలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్లు భాగ్యలత, వెంకటేశులు, ఆర్ఐలు, బిఎల్ఓలు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి-సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

వెంకటాచలం మే 27 (మనసులో మాట)
స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచల మండలం 8,9 క్లస్టర్లో జరిగిన మహానాడు వేదికగా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 44వ మహానాడు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కలిసికట్టుగా సమిష్టిగా పనిచేంఅ ప్రతి స్థానం తెలుగుదేశం పార్టీ వారికే వచ్చేలా చేయాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఆయన తెలిపారు.సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే కూటమి ప్రభుత్వం లోని ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని ఆయనతెలిపారు. బుధవారం 44 మహానాడు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచలం మండలంలోని చెవుడు గుంట వద్ద శ్రీద్స్ ఫంక్షన్ హాల్ లో ఎనిమిదో క్లస్టర్, 9వ క్లస్టర్ గొలగమూడి లో జరిగిన మహానాడు వర్చువల్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 40 జరుపుకునేందుకు 1872 క్లస్టర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలానికి రెండు క్లస్టర్లు లేదా పెద్ద మండలం అయితే మూడు క్లస్టర్లు విభజించి ఈ కార్యక్రమాన్ని వచ్చి వాళ్ళుగా జరుపుకుంటున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనటువంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వృద్ధాప్య పింఛన్లు 4000 రూపాయలు ఇస్తున్నామని, కిసాన్ యోజన పథకం కింద కేంద్ర విద్యా దానితోపాటు 20వేల రూపాయలు పంపిణీ చేస్తున్నామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో బృజ్జీవనభృతి కింద 20 వేల రూపాయలు ఇస్తున్నామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని, శ్రీ శక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి జిల్లాకు అధ్యక్షుడిగా లేదని కేవలం సర్వేపల్లి జిల్లాకు మాత్రమే అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. గత వైసిపి హయాంలో పలు కాలువలను తవ్వకుండానే సుమారు 30 కోట్ల రూపాయలను దొంగ బిల్లు చేసుకున్నారన్నారు. దీనిపై తాము విచారణల జరిపే లోగా కోర్టుకు వెళ్లి ఆ నిధులను మంజూరు చేయించుకున్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు మండలాలలో అక్రమంగా భూములను దినమే పేర్లతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే తనకు తన భార్య తన కుమారుడు రాజగోపాల్ రెడ్డికి అక్రమ ఆస్తులు ఉన్నాయంటూ దొంగ పత్రాలు సృష్టించి ఇప్పుడు కోర్టుకి తాను ఇతరులు చూపిస్తే దానిని మాట్లాడాలని తప్ప తన ప్రమేయం లేదని కోర్టుకు చెప్పడం విచారకరమన్నారు. అందుకే నేడు అన్ని కోట్లు కొట్టి వేయడంతో స్పెషల్ కోర్టుకు కేసు వెళ్లిందని తప్పు చేసిన వ్యక్తి శిక్ష పడడం ఖాయమని ఆయన తెలిపారు. 44 ఏళ్ళు మహానాడుకు అయితే తనకు వివాహమై 44 ఏళ్ళు గడిచిందని ఆయన గుర్తు చేశారు.
ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులుగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర విభజన నాయకులు జెన్నీ రమణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కట్టమరెడ్డి రాధాకృష్ణారెడ్డి క్లస్టర్ ఇంచార్జిలు ఈపూరు మురళీధర్ రెడ్డి చండ్ రమేష్, సహకార సంఘం అధ్యక్షుడు రామారావు రాధాకృష్ణ నాయుడు, మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ముదిగుబ్బ వర్చువల్ మహానాడు !!

పట్టణమంతా రెపరెపలాడిన పసుపు జెండాలు !!

ముదిగుబ్బ మనసులో మాట మే 27: మండలంలో వర్చువల్ మహానాడు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమ ప్రారంభానికి ముందు బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలందరూ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ బాలాజీ కళ్యాణ మండపం వరకు ర్యాలీగా వెళ్లారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో మహానాడు ను విజయవంతం చేయాల్సిందిగా ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో పసుపు పండుగ మహానాడుకు విచ్చేసే ముఖ్య నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎటువంటి ఆటంకం కలగకుండా సకల ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ముఖ్యులు పార్టీ సిద్ధాంతాలను మరియు అభివృద్ధిని

ప్రణాళిక బద్ధమైన నియమావళిలను కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే రేపటి మహానాడు కార్యక్రమం దివంగత మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలకు సంబంధించిన కేక్ కటింగ్ తో ప్రారంభిస్తామని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

జలధార పనులు నాణ్యతతో వేగంగా పూర్తి

జలవనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరం : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అన్నమయ్య బ్యూరో మనసులో మాట , మే 27:నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీలో చేపడుతున్న జలధార పనులను మంగళవారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్, ఏపీఓ, ఇరిగేషన్ ఏఈ మరియు ఫీల్డ్ సిబ్బందితో కలిసి జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యత, నీటి నిల్వ మరియు సరఫరా ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల సంరక్షణకు జలధార కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం నిమ్మనపల్లిలోని బహుదా డ్యాంను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. తహసీల్దార్ నిమ్మనపల్లి మరియు ఇరిగేషన్ ఏఈఈతో కలిసి డ్యాం పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, కాలువల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల సంరక్షణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో జల వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో ఘనంగా 'డిజిటల్ మహానాడు'

ఉత్సాహంగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు.

పల్నాడు జిల్లా బ్యూరో.
నరసరావుపేట, మే 27: ఆంధ్ర మైండ్స్.
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నరసరావుపేట నియోజకవర్గంలో "డిజిటల్ మహానాడు" కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభించిన ఎమ్మెల్యే, క్లస్టర్ల వద్ద ఏర్పాటు చేసిన తెరలపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు సమక్షంలో కార్యకర్తలు, నాయకులు పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రతిజ్ఞ చేశారు. డిజిటల్ మహానాడు ద్వారా పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

నెల్లూరు జిల్లా బ్యూరో(మనసులో మాట) మే 27:బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా అన్ని పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ తదితర వేదికల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు, అభ్యంతరకర సందేశాలు పంపిణీ చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని సోషల్ మీడియా గ్రూపులను పోలీసులు 24 గంటల పాటు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈద్గాలు మరియు ప్రార్థనా ప్రాంతాల వద్ద ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేయాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్, రాకపోకలను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ జంతు రవాణా, చట్టవిరుద్ధ వధలు, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రజల్లో భద్రతాభావం కల్పించేందుకు మొబైల్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, రాత్రి పహారా విధులను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు.
ఈ క్రమంలో నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, నవాబ్ పేట పీస్ పరిధిలో జనార్దనరెడ్డి కాలనీ నందు గల ప్రార్థన ప్రదేశాలు ట్రాఫిక్ క్లియరెన్స్ పరిశీలన తర్వాత పోలీస్ అవుట్ పోస్ట్ నందు కాలనీ వాసులు మరియు ముస్లిం పెద్దలు సీఐ వేణుగోపాల్ రెడ్డి స్వాగతం పలకగా, వారితో ఇంటరాక్ట్ అయి జిల్లా ఎస్పీ తరుపున అందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి పండగ ప్రశాంతవాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే సమీప పోలీసు స్టేషన్ లేదా డయల్-112 సేవలను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్..

ముస్లింలకు శుభాకాంక్షలు: ఎమ్మెల్యే కిషోర్

పీలేరు మనసులో మాట మే 27
త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను పీలేరు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అల్లా దయతో అందరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు. పీలేరు నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో మెలగడం గర్వకారణమని, ఈ బక్రీద్ పండుగ మరింత ఐక్యతను పెంచాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులందరికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

లో వోల్టేజీ సమస్యను పరిష్కరించండి : సిపిఎం

రెండేళ్లుగా కరెంటు సమస్యలతో... బంగారమ్మ కాలనీ వాసుల నరకయాతన

శ్రీకాళహస్తి మే 27 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న బంగారమ్మ కాలనీలో లో-వోల్టేజీ సమస్యను తక్షణం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ సభ్యులు బుధవారం బంగారమ్మ కాలనీలో పర్యటించారు. లో-వోల్టేజీ సమస్యపై బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘంతో కలిసి నిరసన తెలిపారు. పుల్లయ్య మాట్లాడుతూ 13, 14, 15, 16 వీధుల్లో సుమారు 100 కుటుంబాల వారు లో-వోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాల అభ్యర్థన మేరకు కూటమి ప్రభుత్వం కొలువైన 2024 జూన్ 12వ తేదీన కాలనీలో దిమ్మె, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్తు స్తంభాలు కూడా నాటారని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు తీగలు లాగి సరఫరా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాలనీవాసులు వేసవికాలం తీవ్ర విద్యుత్ కష్టాలను అనుభవిస్తున్నారని వాపోయారు. ఫ్యాన్లు తిరగక, మోటార్లు పనిచేయక, ఏసీలు కాలిపోతూ ఉక్కపోతల నడుమ మంచినీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి తక్షణమే లో-ఓల్టేజీ సమస్యను పరిష్కరించుకుంటే ఏడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాథం, బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు లీలా మోహన్, సభ్యులు హేమాంభరధరరావు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట మే 27)
ప్రముఖ వాణిజ్య వాహన ఎగుమతిదారులలో ఒకటైన ఇసుజు మోటార్స్ ఇండియా, ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ కోసం ఒక కొత్త లీజింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. వివిధ వ్యాపారాలకు వాహన లీజింగ్ ఒక ప్రాధాన్య ఎంపికగా క్రమంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో భారం లేకుండా వాణిజ్య వాహనాలు పొందేందుకు వినియోగదారులకు మరింత తెలివైన, సౌకర్యవంతమైన మార్గాన్ని అందించడం కోసం విస్తృత గుర్తింపు పొందిన ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ వాహనంపై ప్రత్యేక దృష్టితో ఈ పథకం రూపొందించడం జరిగిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిత్తా తెలిపారు. ఈ లీజింగ్ విధానం అధిక కార్యాచరణ సౌలభ్యం, ఆర్థిక సామర్థ్యాన్ని అందించేలా రూపొందించబడింది.
ఇది అధిక ముందస్తు మూలధన పెట్టుబడి, తరుగుదల, పునః విక్రయ అనిశ్చితులకు సంబంధించిన చికాకులు తొలగిస్తూ, వ్యాపారాలు, ఫ్లీట్ ఆపరేటర్లు వాహనాన్ని ఒక నిర్ణీత కాలంపాటు ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఆకర్షణీయమైన నెలవారీ అద్దె రూ.38,999, 4 సంవత్సరాల స్థిర కాలపరిమితి, జీరో డౌన్ పేమెంట్, అదనపు సర్వీస్ ఖర్చులు లేవు, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ ఖర్చులు లేవు, సాంప్రదాయ ఫైనాన్సింగ్ పద్ధతుల కంటే గణనీయమైన ఆదా ఉంటుందని పేర్కొన్నారు దీనిని వినియోగాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి ఉన్న వినియోగదారులు మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఇసుజు డీలర్‌షిప్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా 45వ వర్చువల్ మహానాడు వేడుకలు

పేదరికం లేని రాష్ట్రమే ముఖ్యమంత్రి లక్ష్యం: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి:మే 27 (మనసులో మాట):తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ పండుగ 'మహానాడు' వేడుకలు వెంకటగిరి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నాగేశ్వరి ఫంక్షన్ హాల్ నందు జరిగాయి.
వెంకటగిరి హ్యాట్రిక్ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 12 క్లస్టర్ల పరిధిలో వర్చువల్ విధానంలో 45వ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నిర్వహణలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హ్యాట్రిక్ శాసనసభ్యులు మాట్లాడుతూతెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావు గారిదైతే, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి జాతీయ స్థాయిలో తెలుగు జాతి గొప్పదనాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిదని కొనియాడారు. భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మహానాడు సమావేశంలో ప్రస్తావించిన ముఖ్య అంశాలు:ఆర్థిక క్రమశిక్షణ - వర్చువల్ మహానాడు: కార్యకర్తలకు, నాయకులకు డీజిల్, పెట్రోల్ మరియు ప్రయాణ ఖర్చులు తగ్గించాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో వర్చువల్ పద్ధతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడును నిర్వహించడం ఆయన ముందు చూపుకు నిదర్శనం.
మహిళా సాధికారత: గతంలో మహిళల కోసం 'పసుపు కుంకుమ', 'చంద్రన్న పెళ్లి కానుక', 'దీపం పథకం' వంటివి అమలు చేసిన ఘనత టీడీపీదే. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం, ఆస్తిలో సమాన హక్కు, చట్టసభల్లో 33% రిజర్వేషన్, డ్వాక్రా సంఘాల బలోపేతం వంటి చర్యలతో మహిళలకు పెద్దపీట వేస్తోంది.
విద్య మరియు ఆర్థిక భరోసా: ప్రతి కుటుంబం చదువుకోవాలనే లక్ష్యంతో, పిల్లల చదువుల కోసం ఒక్కొక్కరికి ?15,000 చొప్పున అందిస్తూ, ఒకే కుటుంబంలో నలుగురు పిల్లలు ఉంటే ?60,000 వరకు ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇది.
పేదరిక నిర్మూలన: ఏపీని "పేదరికం లేని రాష్ట్రంగా" తీర్చిదిద్దడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

తెలుగుదేశం పార్టీ ప్రతి అడుగు ప్రజల కోసమేనని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఇతర నాయకులు స్పష్టం చేశారు.ఈ మహానాడు వేదికగా పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పలు తీర్మానాలు ఆమోదించారు.
ఈ కార్యక్ర మంలో వెంకటగిరి తెదేపా పట్టణ అధ్యక్షుడు అవ్వారు సత్యనారాయణ, చేనేత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధరం, మాజీ పట్టణ అధ్య క్షుడు మంకు ఆనంద్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, సీనియర్ నాయకులు పుల్కల్ రాజేష్ రావు, తెదేపా రూరల్ అధ్యక్షుడు మురళి యాదవ్, రామకృష్ణ, రవి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ప్రత్యామ్నయం చేయకపోతే భవిష్యత్తు ఉండదు : మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్

శ్రీకాళహస్తి మే 27 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపారవేత్తలు, దుకాణదారులతో ప్లాస్టిక్ రహిత శ్రీకాళహస్తి లక్ష్యంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రమని, ఇక్కడి వాతావరణం, పరిశుభ్రత భక్తులను ఆకర్షించే విధంగా ఉండాలని అన్నారు. పట్టణం అపరిశుభ్రంగా ఉంటే శ్రీకాళహస్తి ప్రతిష్ఠ దెబ్బతింటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులకు బట్ట సంచులు అందించే విధంగా దుకాణదారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు కాలువల్లో వేయకుండా వాటిని ప్రత్యేకంగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివాహ వేడుకలు, కళ్యాణ మండపాలలలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు వాడే విధానం తీసుకు రావాలని ఆయన కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు మొక్కలను విరాళంగా అందించాలని కోరారు. అదేవిధంగా పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో అన్నదానం చేయదలచిన వారు అన్నా క్యాంటీన్‌లో కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పురపాలక సంఘం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. సంబంధిత రుసుమును చలానా రూపంలో చెల్లిస్తే ఆ వేడుకలకు సంబంధించిన చిత్రాలను క్యాంటీన్‌లోని టీవీలో ప్రదర్శిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరియు రానున్న విద్యా సంవత్సరంలో మున్సిపల్ పాఠశాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దాతలు విరాళాలు అందిస్తే వారి పేర్లను పాఠశాల బోర్డులపై ప్రదర్శించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ భవాని ప్రసాద్ తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ విరాళాలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 27 చెన్నైకు చెందిన శ్రీ గోపాల కృష్ణ, శ్రీ పురుషోత్తం అనే భక్తులు బుధవారం శ్రీవేంకటేశ్వర స్వామి వారికి సుమారు నాలుగున్నర కేజీల బరువు గల వెండి నక్షత్ర హారతులను విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు నక్షత్ర హారతులను అందజేశారు.అదేవిధంగా మంగళవారం మైసూరుకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు రూ.1.10కోట్లు విలువైన ఐదు బంగారు పతకాలను విరాళంగా అందించారు.



చెన్నూరు లో జరిగిన వర్సవల్ మహానాడుకు నాయకులు కార్యకర్తల నుంచి విశేష స్పందన

చెన్నూరు, మనసులో మాట,మే,27,
చెన్నూరు గోసుల కళ్యాణ మండపంలో బుధవారం వర్సనల్ మహానాడు మొదటిరోజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. తెలుగుదేశం పార్టీ మహానాడు వర్సల్ విధానంలో మహానాడు వీక్షించేందుకు చెన్నూరు దగ్గరలో ఉన్న గోసుల కళ్యాణమండపం ఏర్పాటు చేశారు. ఇందులో రెండు క్లస్టర్ భాగాలుగా విభజించి కార్యకర్తలు నాయకులు నేరుగా ప్రసంగాలు చూసేందుకు రెండు చోట్ల ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఒక క్లస్టర్ కు చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి. మరో క్లస్టర్ కు కడప కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తాడికొండ వెంకట సుబ్బారెడ్డి ఇన్చార్జిల్ గా ఉన్నారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకే కార్యకర్తలు నాయకులు గోసుల కళ్యాణమండపం దగ్గరకు చేరుకున్నారు. వేదికపై స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మహానాడు వర్సవల్ విధానంలో తిలకించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుపల్లా శ్రీనివాసులు. మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసంగాలను తిలకించారు. చెన్నూరు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు. విజయ భాస్కర్ రెడ్డి. కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి. మాజీ గ్రంథాలయ చైర్మన్ రామకోటి రెడ్డి. మాజీ డీసీఎంఎస్. చైర్మన్. ప్రతాప్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్టి పాటి రాణా ప్రతాప్ రెడ్డి . మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్. శివారెడ్డి. మైనార్టీ నాయకులు ఖజా హుస్సేన్ షబ్బీర్ హుస్సేన్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు ఎడ్యుకేషనల్ గైడెన్స్ సదస్సు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 27
ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు,వారి తల్లిదండ్రుల లో తరవాత ఏ కోర్సులో సీటు వస్తుందో?, ఏ కాలేజీలో వస్తుందో? పలాన కాలేజీలో చదివితే ప్లేస్మెంట్స్ ఎలా ఉంటాయో ? అనే వివిధ సందేహాలతో ,ఆతృతగా ప్రస్తుతము ఎదురుచూస్తుంటారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వారి సందేహాలను నివృత్తి చేసుకొని,సరైన కోర్సు,కాలేజ్ ఎన్నుకోవడానికి వృతి నైపుణ్యము,ఉన్నత విద్యావంతులచే అవగాహన కల్పించడానికి జన విజ్ఞన వేదిక మరియు వేమన విజ్ఞన వేదిక సంయుక్తంగా సదస్సు నిర్వహించు చున్నది .ఆ సదస్సు వచ్చే ఆదివారం అనగా 31-05-2026 తేదీన తిరుపతి నందు వేమన విజ్ఞన కేంద్రములో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియ చేసినారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయములో తిరుపతి ణxజూ జి. రాజశేఖర్ రెడ్డి, వేమన విజ్ఞన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున,జన విజ్ఞ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర రెడ్డెప్ప,రిటైర్డ్ =xూ వెంకటేశ్,తిరుపతి బాలోత్సవము నాయకులు టెంకాయల దామోదరం, గురునాథం, మణికంఠ గార్లు పోస్టర్స్ ను ఆవిష్కరించారు.

బక్రీద్ నేపథ్యంలో కడపలో హై అలర్ట్..

పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలు.. కడప జిల్లా ఎస్పీ నచ్చేకేత్ విశ్వనాథ్

కడప మే 27 (మనసులో మాట): వైఎస్సార్ కడప జిల్లాలో మే 28న జరగనున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇటీవల కడప నగరంలో చోటుచేసుకున్న ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న రెచ్చగొట్టే పోస్టుల దృష్ట్యా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ కడప వన్ టౌన్, టూ టౌన్, తాలూకా, సైబర్ క్రైమ్, సి.కె దిన్నె పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి స్టేషన్‌లో సిబ్బంది.
హాజరు, విధుల నిర్వహణ, పెండింగ్ కేసులు, పిటిషన్ల పరిష్కార విధానంపై సమీక్ష నిర్వహించి, ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టపరంగా వేగంగా పరిష్కరించాలని సంబంధిత సీఐలకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చిన పలువురు పిటిషనర్లతో నేరుగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా కేంద్రాలు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఘర్షణల తరహా సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రతి సున్నిత ప్రాంతంలో పోలీస్ పికెటింగ్, మొబైల్ పట్రోలింగ్ పెంచాలని ఆదేశించారు.
సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, ఫేక్ మెసేజ్‌లు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధు మల్లేశ్వర రెడ్డికి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ తనిఖీల్లో వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, టూ టౌన్ సీఐ శ్రీహరి, తాలూకా సీఐ నరసింహ రాజు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగి జీవించండి

-సీనియర్ సివిల్ జడ్జ్ పద్మశ్రీ

వెంకటాచలం (మనసులో మాట) మే 27: తెలిసి తెలియక నేరం చేసి శిక్షణ అనుభవించి కారాగారం నుండి విడుదలైన తర్వాత మంచి ప్రవర్తనతో జీవించాలని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వై జె పద్మశ్రీ కారాగార ఖైదీలకు సూచించారు. హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వై జె పద్మశ్రీ ఆధ్వర్యంలో కాకుటూరు నందున్న జిల్లా కేంద్ర కారాగారము నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి వై జె పద్మశ్రీ మాట్లాడుతూ ముందుగా ముద్దాయిలను ఉద్దేశించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు తదుపరి భోజనం వసతులు వైద్య సదుపాయం అడిగి తెలుసుకున్నారు తదుపరి వారి యొక్క కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు లాయర్ లేని వాళ్లకు తామే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. తెలిసో తెలియకో చేసిన తప్పులు మరలా చేయరాదని ఇకనైనా బయటకు వెళ్లిన తర్వాత మంచిగా బతకాలని మీ తల్లిదండ్రులను భార్యాబిడ్డలను మంచిగా చూసుకుని సంతోషముగా విజయవాడలో సాగించాలని తెలిపినారు అలాగే మీకు ఏమి అవసరమైన మా లీగల్ కౌన్సిల్ మెంబర్స్ ను సంప్రదించవలసినదిగా సూచించారు. అలాగే మీ కేంద్రకారాగారం నందు పేరా లీగల్ వాలంటరీ నియమించడం జరిగిందన్నారు.. వారి ద్వారా మీకు అవసరమైతే అర్జీల రూపంలో ఇవ్వవలసిందిగా కోరినారు. తదుపరి గ్రీవెన్స్ బాక్సు ఓపెన్ చేసి పరిశీలించారు. తదుపరి మహిళా ఖైదీలను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్నెంట్ కమలాకర్ జైలర్ కరిముల్లా చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ టి గోపాల్ రెడ్డి డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ జి సుబ్బమ్మ అసిస్టెంట్ డిప్యూటీ చీఫ్ హర్ష ముజీబ్ కోర్టు సిబ్బంది సుమతి తదితరులు పాల్గొన్నారు

కడప ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

కడప/చెన్నూరు, మే 27 (మనసులో మాట):
ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన5 నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధిస్తూ కడప ఫోక్సో కోర్టు తీర్పునిచ్చింది. చెన్నూరు మండలం కొక్కరాయపల్లికి చెందిన నిందితుడు గొడ్లవీటి ఈశ్వరయ్యపై విచారణ చేపట్టిన కడప ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.ఏ. సోమశేఖర్ ఈ కీలక తీర్పు వెలువరించారు. 2022లో జరిగిన ఘటనపై చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్ వాదనలు వినిపించారు.
సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరిచి ప్రాసిక్యూషన్‌కు సహకరించిన కోర్టు కానిస్టేబుళ్లు గోపి, పుల్లయ్యలను చెన్నూరు ఇన్స్పెక్టర్ షేక్ చాంద్ బాషా అభినందించారు...

తల్లిని హతమార్చిన తనయుడు అరెస్ట్

సూళ్లూరుపేట మే 27 (మనసులో మాట) తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం లోని చందనమూడి గ్రామంలో ఏప్రిల్ 25వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో తల్లిని హతమార్చిన తనయుడని పోలీసుల అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డీఎస్పీ చెంచు బాబు తెలియజేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆంబూరు సుజాత అను ఆమెపై తన పెద్ద కుమారుడు అయిన ఆంబూరు సుధీర్ తల్లి పై పెట్రోల్ పోసి నిప్పు అంటించగా కాలిన గాయాలతో నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెల్లవారుజామున మరణించందని, మృతురాలి కుమారుడు అంబూరు సుధీర్ సాక్షాలను దాచిపెట్టి ఎవరికీ అనుమానం రాకుండా తన తల్లి ప్రమాదవశాత్తు మరణించినట్లుగా అందరినీ నమ్మించాడని, నేర స్థలములు క్షుణ్ణంగా పరిశీలించి క్లూస్ టీం, నేర స్థలములో అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను భద్రపరిచి దర్యాప్తు కొనసాగించి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ముద్దాయి అంబురు సుధీర్ ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డిఎస్పి చెంచు బాబు మీడియా సమావేశంలో తెలియజేశారు.

వైభవంగా బాట గంగమ్మ జాతర

పెద్దపంజాణి (మనసులో మాట మే 27): మండలంలోని బసవరా జు కండ్రిగలో శ్రీ బాట గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా అమ్మవారి శిరస్సు గ్రామంలోని కాటమరాజు స్వామి ఆలయం వద్ద మంగళ వారం అర్ధరాత్రి ప్రారంభమై బాణాసంచా వేడుకలు, డప్పు వాయిద్యాలు, చెక్కభజనలు, తమిళనాడు నయాండీ నృత్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించి బుధవారం వేకువజామున ఆలయంలో ప్రతిష్టించారు. అనంతరం మహిళలు అమ్మవారికి పిండి దీవెనలను సమర్పించి గ్రామంలోని అన్ని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గురువారం ఉదయం అమ్మవారి జలది మహోత్సవంతో గంగ జాతర వేడుకలు పూర్తికానున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

జన గణనలో అందరూ భాగస్వాములు కండి

పెద్దపంజాణి (మనసులో మాట మే 27):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన కార్యక్రమంలో గ్రామాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పెద్దపంజాణి తాహసిల్దార్ రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ పెద్దపంజాణి మండలం లో ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటికీ దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో జనగణన పూర్తి కావస్తోందని ఇంకను ఏ ఇల్లు నమోదు చేసుకోకపోయినా తప్పనిసరిగా జన గణన కార్యక్రమంలో నమోదు చేసుకోవాలన్నారు. జనగణ నమోదు అధికారులు మీ ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటివరకు మీ ఇళ్ల వద్దకు జనగణన కార్యక్రమాన్ని నిర్వహించే అధికారులు రాకపోతే వెంటనే తాసిల్దార్ 9491077075 నంబర్కు, మండల అభివృద్ధి అధికారి నెంబర్ 9491071388 నెంబర్లకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణ కార్యక్రమానికి మన వంతు కృషి చేయాలని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి గడువు ఇక మూడు రోజులే ఉందని గ్రామాల్లో జన గణన చేయని ఇల్లు తప్పనిసరిగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

గ్రామపంచాయతీలో పంట కాలువల పూడికతీత పనుల పరిశీలన

చెన్నూరు, మనసులో మాట,మే,27, చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పంట కాలువల పూడికతీత పనులను ఎంపీడీఓ శ్రీ బి. కిరణ్ మోహన్ రావు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి క్షేత్రస్థాయిలో బుధవా రం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, శ్రామికుల హాజరు, వేతన చెల్లింపులు, పనుల పురోగతిపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీఓ గారు ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ప్రతి శ్రామికుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం రూ.307 పొందేలా పూర్తి కొలతలతో పనులు నిర్వహిం చాలని అవగాహన కల్పిం చారు. గ్రామపంచాయతీకి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణ ంగా అధిక సంఖ్యలో వేతనదారులు హాజరై ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనిస్థలంలో శ్రామికులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎంపీ డీఓ , మేట్లు యాప్ ద్వారా హాజరును సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు నమోదు ప్రతిరోజూ పారదర్శకంగా, సమయ పాలనతో నిర్వహిం చాలని అధికారులకు ఆదేశించారు. పంట కాలువల పూడికతీత పనులు రైతులకు సాగునీటి అందుబాటు పెంచడమే కాకుండా, గ్రామీణ కుటుం బాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నా యని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, శ్రామికుల ఆర్థిక భద్రత అనే మూడు ముఖ్య లక్ష్యాలతో ఈ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు ఉపాధి పనులకు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీ బి. కిరణ్ మోహన్ రావు గారు కోరారు.

మంత్రి లోకేష్ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు

శాస్త్రీయ విద్యా విధానం సమసమాజ స్థాపన లక్ష్యంగా పిడిఎస్యు పోరాటం

పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్

పిడిఎస్యూ లో చేరిన వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 27 , పి డి ఎస్ యు దేశవ్యాప్తంగా శాస్త్రీయ విద్యా విధానం, సమసమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేస్తుందని దీనికి ఆకర్షితులై వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు ఇందులో చేరడం జరుగుతోందని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు కే భాస్కర్ చెప్పారు. బుధవారం తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎస్ జాకీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయికుమార్, నరసింహులు, రెడ్డి రామ్, శ్రీరామ్, వెంకట తేజాలు పిడిఎస్యూ లో చేరారు. వీరికి పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు కే భాస్కర్ విద్యార్థి సంఘం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వంగా విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. యువగళంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన ఒక హామీని కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవడానికి బదులు నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయ సాధన దిశగా పిడిఎస్యు విద్యారంగ వ్యవస్థ పటిష్ఠానికి శాస్త్రీయ విద్యా విధానం అమలకు నిరంతరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. వామపక్ష విద్యార్థి సంఘం నేతలు నేడు పిడిఎస్యూ లో చేరడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు.
పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎస్ జాకీర్, ప్రధాన కార్యదర్శి లోకేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని ఏ శాఖలో అవినీతి జరిగినా ప్రశ్నించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యారంగ వ్యవస్థలోని ఈ దుష్పరిణామాలను ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. విద్యా వ్యతిరేక విధానాలపై పిడిఎస్యు రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ముగిసిన గంగమ్మ జల్ది కార్యక్రమం

పలమనేరు మే 27(మనసులో మాట): ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమైన గంగ జాతరలో భాగంగా ఈనెల 25వ తేదీ గంగమ్మ శిరస్సు మెరవణ, 26వ తేదీ గంగమ్మ విశ్వరూప దర్శనం, 27వ తేదీ గంగమ్మ జల్ది కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ మాట్లాడుతూ.... గంగమ్మ జాతర ప్రారంభమైనప్పటినుండి గంగమ్మ తల్లిని భక్తులు దర్శించుకోవడానికి బారులు తీరారు. గంగమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గంగమ్మ దేవాలయం విద్యుత్ దీపాలంకరణలతో ఏర్పాటు చేశారు. గంగమ్మ తల్లి జల్దికి తరలించడం జరిగింది. అన్ని శాఖల అధికారులు తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు గంగమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగన్ పలమనేరు నియోజకవర్గ ప్రజలందరికీ గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరారు. గంగమ్మ జాతర విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

రచయితల విస్తృత పర్యటనలు చీకటి జీవితాలను వెలుగులోకి తెస్తాయి

సమాజ పరిశీలనే సాహిత్యానికి మూలం

మనుషుల దుఖాలు పోరాటాలు అంతరంగాలే కథలు నవలలు

–ప్రముఖ రచయిత శిరంశెట్టి కాంతారావు.

పలమనేరు మే 27 (మనసులో మాట) :స్థానిక కళామందిరంలో జరిగిన రచయితల ఇష్టాగోష్టి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందిన ప్రముఖ రచయిత తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత శిరంశెట్టి కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొని తన కథలు,నవలలు నేపథ్యాన్ని వివరించారు.మరొక ప్రముఖ రచయిత వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలు ఆర్థిక మోసాలకు సంబంధించి తన పరిశోధన అంశాలనే కథలుగా రాశానని చెప్పారు. సమాజంలో అనేక అన్యాయాలతో పాటు ఆర్థిక మోసాలకు గురవుతున్న సామాన్యుల వ్యథలను వ్యక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రచయితలు ఇంకా విస్తృతంగా రచనలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. రచయితలు శిరంశెట్టి కాంతారావు దంపతులను వంకిరెడ్డి రెడ్డెప్ప రెడ్డి గార్లను గంగవరం ఎంఈఓ 2 ఎం. శ్రీనివాసులు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు,పుష్ప పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, కోశాధికారి డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, సమన్వయ కర్త ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు గిరిధర్ మూర్తి,డాక్టర్ రజని, రాజశేఖర్,ప్రణవి,తొండవాని సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు న్యాయం చేకూర్చుటలో తెలుగుదేశం పార్టీ మంచి గుర్తింపు పొందింది.. చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు, సశీధా రాఘవ

ధర్మవరం మే 27 (మనసులో మాట) పేద ప్రజలకు న్యాయం చేకూర్చుటలో తెలుగుదేశం పార్టీ ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం జరిగిందని చేనేత ప్రముఖులు, టిడిపి నాయకులు సశీధా రాఘవ, టిడిపి ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య తెలిపారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, మహానాడు కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటిసారి హైబ్రిడ్ విధానంలో పట్టణములో ఐదు క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాన్ని పండుగలాగా జరుపుకున్నారు. తొలుత పార్టీ జెండాని ఆవిష్కరించి, ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్ ల ద్వారా వీక్షించడం జరిగిందన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని సాయంత్రం వరకు కొనసాగించడం జరిగిందని తెలిపారు. వర్చువల్ కార్యక్రమం ద్వారా మంచి స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళు న్నారని వారు తెలిపారు. నేడు రాష్ట్రంలో పలు జిల్లాలలో పరిశ్రమలు రావడానికి వీరి ఇరువురు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు వారి కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద

ఎత్తున పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ఘనంగా మహానాడు, పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి తమ్ముళ్లు

శ్రీకాళహస్తి మే 27 (మనసులో మాట) : శ్రీకాళహస్తి పట్టణ, రూరల్, తొట్టంబేడు మండలంలోని మహానాడు వర్చువల్ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం లో జెండా ఎగురు వేశారు. సభా ప్రాంగణంలో కేడర్‌తో కలిసి మహానాడు లైవ్ స్క్రీనింగ్‌ను వీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశక ప్రసంగం మా అందరిలోనూ సరికొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈసారి మహానాడు థీమ్ 'స్త్రీ శక్తి' కావడం, అలాగే యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో నియోజకవర్గ కేడర్ అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయిందని పేర్కొన్నారు. పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా, రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33% సీట్లు కేటాయిస్తామని మన పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయన్నారు.ఇది మహిళా లోకంపై తెలుగుదేశం పార్టీకి ఉన్న సంకల్పం, బాధ్యత మరియు కమిట్‌మెంట్‌కు నిదర్శనం అని ఆయన తెలిపారు.'కార్యకర్తే అధినేత'గా సాగుతున్న ఈ డిజిటల్ మహానాడు తీర్మానాలతో పసుపు సైన్యంలో సరికొత్త ఉత్తేజం నిండిందని, రాబోయే రోజుల్లో ఈ మహిళా శక్తితో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని మరిన్ని విజయాల వైపు, ప్రగతి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్మవరం డివిజన్లో 184.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు.. డిఏఓ. ఖతిజున్ కుప్రా.

ధర్మవరం మే 27 (మనసులో మాట)మే 26వ తేదీ రాత్రి కురిసిన వర్షపాతం లో ధర్మవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో మొత్తం 184.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని ఖతిజున్ కుప్రా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో 32.4 మిల్లీమీటర్లు, బత్తలపల్లి లో 18.4, తాడిమర్రిలో 10.2, ముదిగుబ్బలో 9.6, కనగానపల్లి లో 42.4, చెన్నై కొత్తపల్లిలో 38.8, రామగిరి లో 32.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని వారు తెలిపారు. అధికంగా వర్షపాతం నమోదైన మండలం కనగానపల్లి మండలం 42.4 మిల్లీమీటర్లు నమోదు కావడం జరిగిందన్నారు. అతి తక్కువ వర్షపాతం ముదిగుబ్బలో 9.6 మిల్లీమీటర్ల నమోదు కావడం జరిగిందన్నారు.

మహానాడు ఒక పండగలా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది : సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు మే 27(మనసులో మాట)తోటపల్లి గూడూరు మండలం విలుకాని పల్లి టీ ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మహానాడు వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా జెండా ఆవిష్కరించి అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత ఎన్టీ రామారావు చిత్ర పటానికి పూలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి కావడం ఎన్ టి రామారావు నారా చంద్రబాబు నాయుడు లోకేష్ లతో తాను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు.దాదాపు 1872 క్లస్టర్ల ద్వారా మహానాడు వర్చువల్ కార్యక్రమాన్ని పండుగ వాతా వరణంలో నిర్వహించడం తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు అదే విధంగా నారా లోకేష్ రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు తీసుకొని రావడం జరుగుతుంది అన్నారు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే క్రమంలో తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం పింఛన్ల చెల్లింపులో ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 4.5 క్లస్టర్ ఇంచార్జ్ లు వీరబోయిన గంగాధర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర టిడిపి మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేడూరు సహకార బ్యాంక్ చైర్మన్ గూడూరు నారాయణ ఆయా క్లస్టర్లలోని తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి టాయిలెట్లను మరమ్మతులు చేయించండి.. ప్రజల ఆవేదన

ధర్మవరం మే 27 (మనసులో మాట) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి రెండవ గేటు వద్ద మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన టాయిలెట్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, మరమ్మత్తులు చేయాలని ప్రజలు, రోగులు కోరుతున్నారు. అవసరమైన సమయంలో టాయిలెట్ కి వెళితే రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ క్లీన్ స్విఫ్ట్ కార్యక్రమం కింద ఈ టాయిలెట్లను శుభ్రం చేయించి ప్రజలకు మేలు చేయాలని వారు కోరుతున్నారు. అంతేకాకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు తెలిపారు. ఈ టాయిలెట్లు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని శుభ్రపరిచే సౌకర్యం కూడా లేకపోవడం వలన దుర్వాసన నీరు నిల్వ ఉంటుందని తెలిపారు. రోగుల సహాయకులకు ఈ పరిస్థితి చాలా ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

మ్యాంచు ఫెర్రర్ కు అభినందనలు తెలియజేసిన సత్యసాయి జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు

ధర్మవరం మే 27 (మనసులో మాట) ఆర్.డీ.టీ సంస్థ కు ఖీజ్ఞా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ అయిన సందర్భంగా హాకీ సత్య సాయి జిల్లా అసోసియేషన్ సభ్యులు అనంతపురం నగరం లోని ఆర్.డీ.టీ ప్రధాన కార్యాలయంలో ఆర్టిటి ప్రోగ్రాం డైరెక్టర్ మ్యాంచు ఫెర్రర్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాకీ నాయకులు జూన్ 12 వ తేది నుంచి 15 తేదీ వరకు ధర్మవరం పట్టణంలో ధర్మాంబా అథ్లెటిక్ అసోసియేషన్ 75 వసంతాల సందర్భంగా జరగనున్న డైమండ్ జూబ్లీ హాకీ 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 20 నుండి 23 వరకు హాకీ జట్లు రానున్నాయని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తినిపెంపొందించేందుకు,యువతను క్రీడల వైపు ప్రోత్సహించేశీదుకు ఈ పోటీలు దోహదపడతాయని టోర్నమెంట్ నిర్వాహకులు తెలియజేశారు. టోర్నమెంట్ ను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మ్యాంచు ఫెర్రర్ అభినందిస్తూ ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ సత్య సాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి.సూర్య ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్స్ గౌరీ ప్రసాద్,మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీస్ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, మారుతీ కుమార్,డైరెక్టర్ కిరణ్,హాకీ కోచ్ హస్సేన్ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

గంగాధరనెల్లూరు, మే 27 (మనసులో మాట):
గంగాధరనెల్లూరు నియోజక వర్గం కార్వేటినగరం మండలం పద్మ సరస్సు గిరిజన కాలనీ నివాసి జి వెంకటస్వామి అటవీ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం మేకలు మేపుకుంటున్న సమయంలో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎంతకీ ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు అటవీ ప్రాంతంలో వెతికి గుర్తించి మృతుని గ్రామంలోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆఖరి చూపులకు వచ్చిన పిన్నమ్మకు రోడ్డు ప్రమాదం.....
కార్వేటినగరం మండలం పద్మ సరస్సు గిరిజన కాలనీ నివాసి జి వెంకటస్వామి నిన్నటి దినం పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు వెంకటస్వామి అంత్యక్రియలకు వచ్చిన పిన్నమ్మ పలమనేరు మండలం, జగమర్ల గ్రామానికి చెందిన ఎం మొగిలమ్మ (70) తిరుగు ప్రయాణం కోసం రోడ్డు దాటుతుండగా ఞ్రా03దీన9339 నెంబర్ గల కారు అతివేగంతో మొగిలమ్మను ఢీకొని మరో వాహనాన్ని ఢీకొన్నట్టు స్థానికులు తెలిపారు. మొగిలమ్మ తీవ్ర రక్త గాయాలతో స్థానికంగా కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి గ్రామస్థులు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కు 108 ద్వారా తరలించారు. ఎస్ఐ తేజస్విని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పసుపుమయంగా మారిన ధర్మవరం నియోజకవర్గం

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ధర్మవరం మే 27 (మనసులో మాట) రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గం అంతా కూడా పసుపు మాయంగా మారిందని, వేలాది మంది కార్యకర్తలు నడుమ పండుగగా మహానాడు కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని తాడిమర్రిలో భారీ ర్యాలీని నిర్వహించామని ,12 క్లస్టర్లో ఘనంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తొలి రోజు ఆరు చోట్ల తాను పాల్గొనడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జూన్ నెల నుంచి గ్రామ గ్రామాన టిడిపి సమావేశాలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు తొలి రోజు కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ముందుగా తాడిమర్రి మండల కేంద్రంలో శ్రీరామ్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ సర్కిల్ నుంచి వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది అని, జై తెలుగుదేశం అన్న నినాదాలతో హోరెత్తింది అని తెలిపారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన మహానాడుకు శ్రీరామ్ హాజరయ్యారు. ఎంపీ పార్థసారథితో పాటు ధర్మవరం నియోజకవర్గ అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండా వందనం చేసిన అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి ముదిగుబ్బ మండలం సానెవారిపల్లి, ముదిగుబ్బ కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపం, ధర్మవరం రూరల్ మండలంలోని ఏలుకుంట్ల గ్రామం, బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్.కే.ఫంక్షన్ హాల్, రామాపురం గ్రామాల్లో జరిగిన మహానాడు కార్యక్రమంలో తాను పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన మహానాడు కార్యక్రమాలకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వెళ్లే వారని.. అయితే పొదుపు చర్యల్లో భాగంగా అందరికీ ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వర్చువల్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. దీని ద్వారా మన ప్రాంతంలోనే మహానాడు నిర్వహించుకునే అవకాశం వచ్చింది అని తెలిపారు. 12క్లస్టర్ల పరిధిలో జరిగిన ఈ వేడుకలో వేలాది మంది పాల్గొన్నారన్నారు అని తెలిపారు. మరోసారి ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ బలం ఏంటన్నది నిరూపించడం జరిగిందన్నారు. ఈ రెండు రోజుల్లో జరగబోయే సమావేశంలో 20తీర్మాణాలకు ఆమోదం తెలుపుతారన్నారు. వీటిని మళ్లీ గ్రామ గ్రామాన తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత రెండేళ్లుగా పార్టీ క్యాడర్ కొన్ని చోట్ల స్తబ్ధుగా ఉందని.. కానీ ఇటీవల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బత్తలపల్లికి వచ్చినప్పుడు పలికిన ఘన స్వాగతంతో రాష్ట్రం మొత్తం ఇటు వైపు చూసిందన్నారు. నారా లోకేష్ పై అభిమానం ఎలా ఉంటుందో చూపించారన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత కొన్ని రోజులుగా మనం అనుకుంటున్న పనులు జరగలేదనే నిరుత్సాహం ఉంటుందని.. కానీ మనం ప్రజల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మనం వచ్చిందే పోరాటాల నుంచి అని, విబేధాలన్నీ పక్కన పెట్టి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. నాయకులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనన్నారు. గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు తర్వాత ధర్మవరంలో టీడీపీ శ్రేణులు చేపట్టబోయే కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా ఉండాలని శ్రీరామ్ స్పష్టం చేశారు.

పట్టణంలోని వార్డు సచివాలయంలో చోరీ కేసు ఛేదన

నిందితుడి అరెస్టు -- ల్యాప్‌టాప్, ట్యాబ్ స్వాధీనం. వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్

ధర్మవరం; మే 27 (మనసులో మాట) పట్టణం లోని వన్ టౌన్ పోలీసులు శివా నగర్లో గల ఐదవ వార్డ్ సచివాలయంలో ఇటీవల జరిగిన చోరీ కేసును వేగవంతంగా ఛేదించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ శ్రీమతి అంకిత సురాన డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి కేసు విచారణ చేపట్టడం జరిగిందన్నారు. మే 24వ తేదీ రాత్రిధర్మవరం పట్టణంలోని 5వ వార్డు సచివాలయంలోకి గుర్తుతెలియని వ్యక్తి చొరబడి ఒక ల్యాప్‌టాప్, ఒక ట్యాబ్‌ను అపహరిం చడంతో పాటు కార్యాలయంలోని ఫైళ్లకు నిప్పంటించి ధ్వంసం చేసిన ఘటన చోటుచేసుకుంది అని తెలిపారు.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు , గూఢచారి సమాచారంతో దర్యాప్తు కొనసాగించి, పట్టణంలోనీఎర్రగుంట సర్కిల్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. నిందితుడు పట్టణములోని శివానగర్లో విద్యా సాగర్ రెడ్డి అనే 19 సంవత్సరాల వయసుగల యువకుడు తాను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి సచివాలయానికి చెందిన ఒక ల్యాప్‌టాప్ , ఒక ట్యాబ్‌ను స్వాధీనం చేసుకుందామన్నారు.
నేరానికి దారితీసిన పరిస్థితులునిందితుడు కొంత కాలంగా జులాయిగా తిరుగుతూ చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు. సచివాలయంలో డబ్బులు ఉంటాయని భావించి, సచివాలయం గేటు దూకి, అక్కడ ఉన్న ఐరన్ పైపు సహాయంతో తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు అని తెలిపారు.అనంతరం ల్యాప్ టాప్, ట్యాబ్‌ను అపహరించి ఇంటికి తీసుకెళ్లాడు. తరువాత పోలీసులకు వేలిముద్రలు దొరకకుండా చేయాలనే ఉద్దేశంతో, తన వాహనం నుండి పెట్రోల్ తీసుకుని రాత్రి సుమా రు 2 గంటల సమయంలో మళ్లీ సచివాలయానికి వచ్చి, తాను తాకిన ప్రాంతాల్లో పెట్రోల్ చల్లి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు.కేసు ఛేదనలో పుట్టపర్తి సబ్ డివిజన్ డీఎస్పీ, ధర్మవరం టౌన్ సీఐ, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిందితుడిని అరెస్టు చేసామన్నారు.

పంచాయితీ, ఎంపీటీసీ స్థానాలు క్లీన్ సి ప్ చేయాలి



ముత్తుకూరు మే 27 (మనసులో మాట)
రానున్న పంచాయితీ, ఎంపీటీసీ స్థానాలను వైసీపీకి ఒక్క సీటు కూడా లేకుండా క్లీన్ షిప్ చేయాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముత్తుకూరు క్లస్టర్లో జరిగిన మహానాడు వేదికగా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 44వ మహానాడు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వర్గ విభేదాలు మాని అందరూ కలిసికట్టుగా పంతాలకు పోకుండా ఉండి రానున్న పంచాయితీ ఎంపీటీసీ స్థానం తెలుగుదేశం పార్టీ వారికే వచ్చేలా క్లీన్ సిప్ చేయాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే కూటమి ప్రభుత్వం లోని ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం 44 మహానాడు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం లోని బ్రహ్మదేవం, ముత్తుకూరు క్లస్టర్ లో జరుగుతున్న మహానాడు వర్చువల్ కార్యక్రమాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 40 జరుపుకునేందుకు 1872 క్లస్టర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలానికి రెండు క్లస్టర్లు లేదా పెద్ద మండలం అయితే మూడు క్లస్టర్లు విభజించి ఈ కార్యక్రమాన్ని వచ్చి వాళ్ళుగా జరుపుకుం టున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనటు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వృద్ధాప్య పింఛన్లు 4000 రూపాయలు ఇస్తున్నామని, కిసాన్ యోజన పథకం కింద కేంద్ర విద్యా దానితోపాటు 20వేల రూపాయలు పంపిణీ చేస్తున్నామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో బృజ్జీవనభృతి కింద 20 వేల రూపాయలు ఇస్తున్నామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని, శ్రీ శక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి జిల్లాకు అధ్యక్షుడిగా లేడని కేవలం సర్వేపల్లి జిల్లాకు మాత్రమే అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. గత వైసిపి హయాంలో పలు కాలువలను తవ్వకుండానే సుమారు 30 కోట్ల రూపాయలను దొంగ బిల్లు చేసుకున్నారన్నారు. దీనిపై తాము విచారణల జరిపే లోగా కోర్టుకు వెళ్లి ఆ నిధులను మం జూరు చేయించుకున్నారు. అలాగే నియోజకవర్గ ంలోని పలు మండలాలలో అక్రమంగా భూములను దినమే పేర్లతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే తనకు తన భార్య తన కుమారుడు రాజగోపాల్ రెడ్డికి అక్రమ ఆస్తులు ఉన్నాయంటూ దొంగ పత్రాలు సృష్టించి ఇప్పుడు కోర్టుకి తాను ఇతరులు చూపిస్తే దానిని మాట్లాడాలని తప్ప తన ప్రమేయం లేదని కోర్టుకు చెప్పడం విచారకరమన్నారు. అందుకే నేడు అన్ని కోట్లు కొట్టి వేయడంతో స్పెషల్ కోర్టుకు కేసు వెళ్లిందని తప్పు చేసిన వ్యక్తి శిక్ష పడడం ఖాయమని ఆయన తెలిపారు. 44 ఏళ్ళు మహానాడుకు అయితే తనకు వివాహమై 44 ఏళ్ళు గడిచిందని ఆయన గుర్తు చేశారు. రాను న్న పంచాయితీ ,ఎంపీటీసీ ఎన్నికల్లో గ్రామాల్లోని టిడిపి కార్యకర్తలు నాయకులు పంతాలు మని కలిసికట్టుగా విజయం సాధించాలని, అలాగే నియోజకవర్గంలో వైసీపీకి ఒక్కటి కూడా రాకుండా క్లీన్ స్విప్ట్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకు లుగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర విభజన నాయకులు జెన్నీ రమణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి,నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి,బులిగర్ల శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, మామిడాల శ్రీనివాసులు, రాగల శివకృష్ణ, అక్కయ్య గారి ఏడుకొండలు, శంకర్, పబ్బారెడ్డి గోపాల కృష్ణారెడ్డి, మారం రెడ్డి విక్రం రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, టిన్నెలపూడి సిద్దయ్య, వెంకటరమణ నాయుడు, బ్రహ్మదేవం క్లస్టర్ లో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, ముని రెడ్డి, సతీష్ నాయుడు, బొబ్బేపల్లి అంకయ్య, ప్రసాద్, బద్రి, మారుబోయి వెంకటరమణయ్య, టిడిపి బిసి సెల్ అధ్యక్షులు పల్లికొండ సీనయ్య, శోభన్, కాంతారావు, జనార్ధన్, కావలి విజయ్ కుమార్, పట్ట రమేష్, దాసర రమేష్, బాబు నాయుడు, కరిముల్లా, దండు శ్రీనివాసులు, బ్రహ్మానందం, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు మండలంలో మహానాడు సందడి!

- సరికొత్త భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగుదాం: టీడీపీ నేతల పిలుపు

వల్లూరు, మే 27 (మనసులో మాట ప్రతినిధి):
మండల కేంద్రమైన వల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగ వాతావరణంలో జరిగింది. ఆన్‌లైన్ ద్వారా వర్చువల్ విధానంలో ప్రసారమైన మహానాడు కార్యక్రమాన్ని మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వీక్షించారు. పార్టీ పట్ల తమకున్న అభిమానం, నిబద్ధతను చాటుతూ నాయకత్వానికి పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ హిమబిందు, వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డిలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మహానాడులో వచ్చిన సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, ప్రజల ఆశయ వేదికని కొనియాడారు. కార్యకర్తల ఐక్యతే పార్టీకి అసలైన బలమని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ప్రాంగణ మంతా పార్టీ నినాదాలు, జెండాలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మండల పరిధి లోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బాలాయపల్లిలో కోలాహలంగా తెలుగుదేశం పార్టీ మహానాడు

బాలాయపల్లి (మనసులో మాట) :-
మండల కేంద్రంలో మహానాడు కార్యక్రమం కోలాహలంగా బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడులు ఆధ్వర్యంలో జరిగింది. ఈసం దర్భంగా డిజిటల్ స్క్రీన్ల ద్వారా మహానాడును టీడీపీ నాయకు లు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగంశెట్టి. భాస్కర్ రావు,మల్లిమాల గోపి కృష్ణ రెడ్డి,కూను శ్రీహరి, సీసీ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, దాసరి కోటేశ్వరరావు, చిత్తూరు ఈశ్వరయ్య, యనమల చెంచుకృష్ణయ్య, పులకంటి మురళి మద్ధు కృష్ణ, తాళ్లూరు ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జూన్ ఏడవ తేదీ నిర్వహించబడే ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం.

ధర్మవరం మే 27 (మనసు లో మాట) పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో జూన్ 7వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహిం చబడే ఉచిత ఐపోయెల్ కంటి వైద్య శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వెంకట నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వాతి క్లినిక్ ఆవరణములో వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మండూరి రామయ్య కీర్తిశేషులు మండూరి నాగరాజు జాపకార్థం కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ, నేత్ర జ్యోతి గంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చు కంటి రోగులు ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి కార్డ్, రేషన్ కార్డ్ జిరాక్సు ఫోన్ నెంబర్ తో పాటు చిరునామా వెంట తీసుకొని రావలెనని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ధర్మవరం పరిసర ప్రాంతాల ప్రజలకు కొన్ని వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, కంటి అద్దాలను పంపిణీ చేశామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని, కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, చాంద్ భాషా, పోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



శ్రీకాళహస్తి మే 27 (మనసులో మాట) : భారత తొలి ప్రధాని, భారతరత్న జవహర్లల్ నెహ్రు వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామో దర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నివాళులర్పిం చారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దామోదరం రెడ్డి మాట్లాడుతూ, పంచవర్ష ప్రణాళికలకు రూపకర్తగా నెహ్రూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. యువత విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యకు పునాది వేశారని, మెడికల్ కళాశాలలు, ఐఐటీలు స్థాపనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం, మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు ఆంటోనీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలేరమ్మను దర్శించుకున్న కలవ గుంట భరత్ రెడ్డి తొట్టంబేడు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 27 (మనసులో మాట) : తొట్టంబేడు మండలంలోని కల్లిపూడి గ్రామం నందు జరిగిన పోలేరమ్మ జాతర వేడుకలలోప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి అమ్మవారును దర్శించుకున్నారు. ఆయనకు గ్రామంలోని నాయకు లు పెరుమల్ రెడ్డి స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం పండితులతో ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి, ముని రాజా, ముని, బాలు, ధన, చంద్ర,వెంకీ, నాని, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహణకు ప్రత్యేక చర్యలు

పుట్టపర్తి మే 27 (మనసులో మాట)శ్రీ సత్యసాయి జిల్లా, బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మొబైల్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి ప్రజల్లో భద్రతాభావం కల్పించాలని పేర్కొన్నారు.అపోహలు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో సమన్వయం కొనసాగించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల్లో అభ్యంతరకర పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు 24 గంటలు సోషల్ మీడియా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.పండుగ సందర్భంగా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహన రాకపోకలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.జంతు వధశాలల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో

సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని జిల్లా ప్రజలు శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటగిరి నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి :జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 27 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు.బుధవారం నెంకటగిరి నియోజక వర్గంలో వెంకటగిరి నియోజకవర్గ ఈ ఆర్ ఓ భరత్ నాయక్ తాసిల్దారు శిరీష, మున్సిపల్ కమిషనర్ కిరణ్ తో కలిసి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై బి ఎల్ ఓ లకు సూచనలు ఇస్తూ..ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, తప్పులు లేని మరియు పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

కొడవండ్లపల్లిలో మన ఊరు - మన జెండా కార్యక్రమం!!!

ముఖ్య అతిథిగా ముదిగుబ్బ ఎంపీపీ!!

ముదిగుబ్బ మే 27 : మనసులో మాట , రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్.మాధవ్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మరియు జిల్లా బీజేపీ అధ్యక్షులు జి ఎం. శేఖర్ ల ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలం, కొడవండ్లపల్లి గ్రామంలో ముదిగుబ్బ మండల ఎంపీపీ, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు గొడ్డు మర్రి.ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో "మన ఊరు – మన జెండా"కార్యక్రమం చేపట్టారు. ఎంపీపీ మాట్లాడుతూ, బిజెపి 75 వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సుపరిపాలనను, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి ఇంటిపై బీజేపీ జెండాను చేర్చడం ద్వారా,.ప్రధాని మోదీ సుపరిపాలనలో కేంద్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా భారతీయ జనతా పార్టీ ని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం సాధ్యమౌతుందని తెలిపారు.కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అనిల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్ రెడ్డి, ఓబిసి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్, మండల ఓబీసీ అధ్యక్షులు చంద్రమోహన్,ఓబిసి మండల కార్యదర్శి ప్రభాకర్, సర్పంచులు నాగభూషణ,వేణుగోపాల్, లింగమయ్య, జనసేన మండల ఉపాధ్యక్షులు నరేంద్ర, రవీందర్ రెడ్డి, నాగభూషణ,గంగాధర, పెద్ద రాములు, ఆది, ఉత్తప్ప, నారాయణ స్వామి,శ్రీకాంత్, రఘురాముడు, చంద్ర,మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో ఘనంగా మహానాడు

నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో సాగిన కార్యక్రమం

పలమనేరు మే 27 (మనసులో మాట) :పలమనేరు నియోజకవర్గంలో మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 10 క్లస్టర్‌ల పరిధిలో వర్చువల్ విధానంలో సాగిన ఈ మహానాడు కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి అనితా దీప్తి హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగుజాతి ప్రగతి తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీకి మహానాడు అనేది కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా పార్టీ బలం, త్యాగం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబమని ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జరిగే మహానాడు పసుపు సైన్యానికి ఓ పండుగ అని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా మహానాడును కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పొదుపు పిలుపు మేరకు ఈసారి వర్చువల్ రూపంలో నిర్వహించాలని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారన్నారు. ఈసారి విన్నూత్నంగా మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమం కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే గొప్ప వేదిక అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో క్లస్టర్ ఇంచార్జిలు సి.రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, భాస్కర్ రెడ్డి, జీ.రామచంద్ర నాయుడు, మంజునాథ్, పలని వేలు, నారాయణస్వామిలతో పాటు యూనిట్ ఇన్చార్జులు, పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలి!!!

టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్!!!

ముదిగుబ్బ మే 27 మనసులో మాట ,ముదిగుబ్బ మండలం, మలక వేముల క్రాస్ రాధాకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో క్లస్టర్ నెంబర్ 3 లో జరుగుతున్న వర్చువల్ మహానాడు కార్యక్రమా నికి ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. పరిటాల శ్రీరామ్ విచ్చేయడం తో మహానాడు కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రార ంభమైందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొ న్నాయి.ఈ మహానాడు యొక్క ఉద్దేశం గురించి రాష్ట్ర ప్రభుత్వ గురించి ఈ నియోజకవర్గ గురించి ఇక్కడ పడుతున్న ప్రజల ఇబ్బందుల గురించి వివరిస్తూ వాటిని అధిగమించాల్సిన ప్రణాళిక లను వివరించి పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీని సమన్వయంతో ముందుకు నడిపించాలని సూచించారు. భారీ ఎత్తున కార్యకర్తలు రావడం ఇక్కడ అరేంజ్మెంట్ చాలా భారీ ఎత్తున చేశారని పరిటాల శ్రీరామ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ బాబు, కోట్ల బాబి ,నాగిరెడ్డి, నరసింహా యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను కలిసిన గాబ్రియల్ , మనోహర్ యాదవ్ , ఎన్.కె.ఆంజనేయులు.

పల్నాడు జిల్లా .... నరసరావుపేట. మే 27 .
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంటెనపాటి గాబ్రియల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్. కె. ఆంజనేయులు,
మరియు బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , మరియు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మా వంతు కృషి మేము చేస్తామని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని బలపరుస్తూ పలనాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అనేక చోట్ల అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు ఈ పదవులు ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయండి.

మాలల సంక్షేమ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్

కడప మే 27
ఆగస్టు నెలలో జరిగే మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకు మాలల ఐక్యత చైతన్య యాత్రను మాలల సంక్షేమ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోట్ల గంగాధర్,మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకటరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఈ యాత్ర కడపలో ప్రవేశించి ప్రెస్ క్లబ్ నందు రౌండ్టేబుల్ సమావేశం బండి లెనిన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ప్రభుత్వాలు రిజర్వేషన్ వర్గీకరణ చేసి మాదిగలకు అధిక భాగం మేలు కలిగే విధంగా విద్యా, ఉద్యోగాల్లో అధిక రిజర్వేషన్లు కల్పించి మాలల వర్గాన్ని అణచి తొక్కుతున్నారని, సుప్రీంకోర్టు కూడా మతం మారితే రిజర్వేషన్ వర్తించమని చెప్పడం విడ్డూరమని వీటన్నిటి పోరాటానికి విజయవాడలో ఆగస్టు నెలలో చైతన్య సభ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చట్టం రద్దు చేయటం ,దళితులకు మత స్వేచ్ఛ ఇవ్వటం , దళిత క్రైస్తవులకు ఎస్సీ కులవాద ఇవ్వాలి .మాల జాతి ఐక్యత అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలపడం ,మాలల రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, విద్యార్థుల పట్ల ప్రభుత్వ పక్షపాత అనచివేత విధానాలను ఎదుర్కొనేందుకు విధివిధానాలు రూపొందించడం. మాల జాతిని సామాజిక ,ఆర్థిక, రాజకీయ ,సాంస్కృతిక రంగాలలో ప్రయోజనాలు చేకూర్చడం గురించి తెలపడం. మాల ఉరుముల కళాకారులు , మాస్టిన్లు, హరిదాసులు ,గేరుడీల,కళాకారులు వీర విద్వాంసులకు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చైతన్య యాత్ర సాగిస్తున్నామని దేశంలోని విద్యావంతులు, మేధావులు ఉన్నత వర్గాలు, న్యాయవాదులు, మా పోరాటంకి సహకరించాలని కోరుకోరారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రయత్నం చేసిన సీఎం - ఎమ్మెల్యేఅమరనాథ్ రెడ్డి

పలమనేరు మే 27 (మనసులో మాట) :రాష్ట్ర విభజన అయిన తర్వాత... రాజధాని లేక పరిశ్రమలు లేక ఆర్థిక వనరులు లేక పూర్తిగా కూడా సంక్షోభంలో ఉన్నటువంటి సమయంలోఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రయత్నం చేసినటువంటి నాయకుడు మన చంద్రబాబు నాయుడుఅదేవిధంగా ఈ రెండు సంవత్సరాలలో... మళ్లీ 2024 లో అధికారంలోకి వచ్చిన తర్వాత, గడిచిన సందర్భంలో ఈ రాష్ట్రం పూర్తిగా కూడా పరిశ్రమలు రావాలంటే భయపడేటటువంటి పరిస్థితి నుంచి, మళ్లీ ఒక నమ్మకాన్ని క్రియేట్ చేసి, ఈ రాష్ట్రానికి మళ్లీ పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడానికి రాత్రనక పగలనక లేకుండా ప్రపంచం మొత్తం కూడా తిరిగి, ఆ కార్యక్రమాన్ని, ఆ నమ్మకాన్ని మళ్లీ కల్పించినటువంటి వారు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనాయకుడు లోకేష్ బాబు అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నా.ఎన్నికలప్పుడు 'యువగళం' పాదయాత్ర సందర్భంలో 20 లక్షల ఉద్యోగాలు మేము కల్పిస్తామని ఆరోజు చెప్పడం... ఈ రెండు సంవత్సరాల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చే ప్రయత్నం చేసి, దాన్ని ఈరోజు ఆ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, మౌస్ (ఒప్పందాలు) ను కూడా కంప్లీట్ చేసుకున్నటువంటి ఘనత ఈరోజు చంద్రబాబు నాయుడు గారిదే దక్కుతుంది, ఈ లోకేష్ బాబు గారికి దక్కుతుందని ఈ సందర్భంగా కూడా నేను తెలియజేసుకుంటున్నా.
?ఈరోజు చాలా పెట్టుబడులు వచ్చాయి. ఈరోజు గూగుల్ గాని, టిసిఎస్ గాని, మిట్టల్ గాని, కాగనిజాంట్ గాని, రెన్యువల్ గాని, ఏ ఎంసి ఏ ఫైటర్ జెట్లు గాని, అదేవిధంగా రాయల్ ఎంఫిల్డ్ గాని, ఎన్ టి పి సి గాని, బీపీసీల్ గాని, రిలయన్స్ దీఅశీ గాని, గ్యాస్ గాని, ఆర్ ఎం జెడ్ గాని, ఎస్ ఏ ఐ ఎల్ గాని... ఇవన్నీ కూడా దాదాపు 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ రాష్ట్రానికి తీసుకొస్తే... గడిచిన ఐదు సంవత్సరాల్లో, అంతకుముందు తెచ్చినటువంటి 2014-19 లో తెచ్చినటువంటి పెట్టుబడులు దాదాపు 8 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను బెదిరించి, భయపెట్టి తరిమేసినటువంటి సందర్భం కూడా ఒకసారి గుర్తుచేస్తా ఉన్నా.
?ఎందుకంటే ఈరోజు చిత్తూరు జిల్లాలో 'అమరరాజా ఇండస్ట్రీస్'... వాళ్లు ఎప్పుడూ కూడా ఏ పెట్టుబడి పెట్టినా ఆ జిల్లాలోనే పెట్టే ప్రయత్నం చేస్తారు. ఆ జిల్లా వాసిగా మేమందరం కూడా ఎంతోమంది ఆ పెట్టుబడుల్లో ఆరోజు ఉద్యోగావకాశాలు కల్పించేటువంటి అవకాశం ఉంది. దాదాపు 9 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టాలనే ముందుకు వస్తే, ఈ రాష్ట్రం నుంచి భయపెట్టి, బెదిరించి పక్క రాష్ట్రానికి తరిమేసినటువంటి సందర్భాన్ని ఒకసారి గుర్తుచేస్తా ఉన్నా.
?అదేవిధంగా అనంతపురం జిల్లాలో... మనకు 'జాకీ ఇండస్ట్రీస్' వస్తే దాన్ని తరిమేశారు, 'కియా' అనుబంధ సంస్థలను తరిమేశారు, ఏ పి పి పేపర్ ను తరిమేశారు, అదానీ డేటా సెంటర్ ను తరిమేశారు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, బీఆర్ శెట్టి, టైటాన్ సింగపూర్... మరి అదేవిధంగా ఫోస్కన్ . ఇన్ని పరిశ్రమలను బెదిరించి, భయపెట్టి బయటకు తరిమినా... ఈరోజు మళ్లీ కూడా 23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 24 లక్షల మంది ఉద్యోగ అవకాశాలు రాబోయే కాలంలో కల్పించేటువంటి అవకాశాన్ని ఈరోజు ఈ యొక్క ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం తీసుకునిందని ఈ సందర్భంగా కూడా నేను గుర్తుచేస్తా ఉన్నా.
?అదేవిధంగా ఈ యొక్క రెండు సంవత్సరాలలో దాదాపు 7 లక్షల మంది ఈ ప్రైవేటుకు సంబంధించినటువంటి పెట్టుబడుల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే... ప్రభుత్వ పరంగా, ఆరోజు ఎన్నికలకు ముందు చెప్పినటువంటి మాట ప్రకారం, 'మెగా డీఎస్సీ' (మెగా డీఎస్సీ) ద్వారా మరి దాదాపు మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి, కానిస్టేబుల్ కు 6,100 మందికి, ఎస్ఐలకు అదేవిధంగా 414 మందికి... అదేవిధంగా చాలా ఈరోజు ఆ ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా ఉద్యోగాలు కల్పించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా కూడా నేను తెలియజేసుకుంటున్నా.
?ఎందుకంటే బుధవారం ప్రభుత్వ పరంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమాలన్నీ కూడా చేస్తా ఉన్నాం. నేను ఒక ఉదాహరణ మాత్రమే చెప్తా. ఈరోజు వీటన్నిటికీ ఒక్కసారి రాయలసీమ ప్రాంతంలో అనంతపురం జిల్లా చాలా వెనుకబడినటువంటి జిల్లా. ఆ జిల్లాలో చంద్రబాబు నాయుడు గారి ఆలోచనతో ఆరోజు 'కియా ఇండస్ట్రీస్' (కియా ఇండస్ట్రీస్) ని తీసుకొచ్చారు. ఆ కియా పరిశ్రమకు సంబంధించి 535 ఎకరాలు మాత్రమే ఆరోజు కియా మెయిన్ ప్లాంట్ కి ఇచ్చాం, 300 ఎకరాలు అనుబంధ సంస్థలకు (అన్సిలరీస్) ఇచ్చాం. ఆ కియా ఇండస్ట్రీ ద్వారా ఈరోజు 18,000 మంది ఉద్యోగ అవకాశాలు అక్కడ కల్పించబడ్డాయి. 10 వేల కోట్లు ఈ రాష్ట్రానికి, కేంద్రానికి పన్నుల రూపంలో వచ్చే అవకాశాలు ఉన్నాయి.
?పక్కనే లేపాక్షి ఉంది... ఈరోజు జగన్ మోహన్ రెడ్డి గారు అని చెప్తారు కదా, వాళ్ల తండ్రి గారు అక్కడ ఆరోజు లేపాక్షికి సంబంధించి 8,841 ఎకరాలు ఆరోజు తక్కువ రేటుకు అందిస్తే, ఈరోజు దాకా అక్కడ ఒక్క పరిశ్రమ కూడా రాకపోవడానికి వాళ్లు చేసినటువంటి అవినీతే ప్రధాన కారణం అని ఈ సందర్భంగా కూడా తెలియజేసుకుంటున్నా.
?అది మళ్లీ కార్యరూపం దాల్చాలంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ద్వారానే అది సాధ్యమవుతుంది. ఆ కార్యక్రమాన్ని సాధ్యమైతే ఆ ప్రాంతం మళ్లీ కూడా బ్రహ్మాండంగా ముందుకు వెళ్లేటువంటి కార్యక్రమం ఉంటుంది. ఆ పరిశ్రమల వల్ల ఈరోజు అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన జిల్లా పూర్తిగా కూడా ముఖచిత్రమే మారిపోయినటువంటి సందర్భాన్ని ఒకసారి గుర్తుచేస్తూ... ఈ కార్యక్రమం ద్వారా ఇంకా ఎక్కువ అవకాశాలు రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేసుకుంటూ... నాకు ఈరోజు ఈ అవకాశం కల్పించినటువంటి పెద్దలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూన్నాను.

జనసేన అధ్యక్షుడు,మెగా కుటుంబం మీద కావలి మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలును ఖండించిన జనసేన పేటేటి చంద్రనీల్

గూడూరు (మనసులో మాట) మే 27: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , మెగా స్టార్ చిరంజీవి గార్ల పై నోటికి వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడుతున్న ఆడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న నేపథ్యంలో వాటిని ఖండిస్తూ గూడూరు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు పేటేటి చంద్రనీల్ పత్రిక ప్రకటన విడుదల చేసారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
"మీ మాటలే తుస్సనుకున్నాం... ఇప్పుడు మీ ఆలోచనలు కూడా తుస్సేనని ప్రజలు గుర్తిస్తున్నారు. నీచ ఆలోచనలు సవరించుకోండి."మెగా సోదరులు, జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ పై నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు సహించరు."రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు... కానీ కుటుంబాలను, వ్యక్తిగతంగా దూషించే సంస్కారం జనసేన పార్టీ ఎప్పుడూ నేర్పలేదు, కుక్క కూడా తిన్న ఇంటి విశ్వాసం మర్చిపోదు. కానీ ప్రజారాజ్యం, జనసేన పార్టీల వల్ల గుర్తింపు పొందిన కొందరు ఇప్పుడు అదే కుటుంబాన్ని అవమానించే స్థాయికి దిగజారడం దురదృష్టకరం.గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనలో కావలి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కన్నా... అవినీతి, భూముల దందాలు, మట్టి -- గ్రావెల్ దోపిడీలే ఎక్కువ జరిగాయి. ప్రభుత్వ ఇళ్ల భూముల పేరుతో కోట్ల రూపాయల రియల్ ఎస్టేట్ దందాలు చేసిన వ్యక్తి నువ్వు కదా.సామాజిక మాధ్యమాల్లో కావాలనే విషప్రచారం చేస్తూ ఆడియోలు, వీడియోలు వైరల్ చేస్తున్నారు. వాటిని జనసేన పార్టీ బలంగా తిప్పికొడుతుంది.జనసేన పార్టీని బలహీనపర్చాలనే కుట్రలను ప్రతి జనసేనికుడు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాడు.రాజకీయ విమర్శలు హద్దులు దాటితే ప్రజలే తగిన సమాధానం చెబుతారు. వ్యక్తిగత దూషణలు, అసభ్య రాజకీయాలు, విషప్రచారాలతో జనసేన పార్టీని బలహీనపరచలేరు. ప్రజల విశ్వాసం, జనసేనికుల అంకితభావం ముందు ఇలాంటి చీప్ రాజకీయాలు నిలవవు" అని జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు పేటేటి చంద్రనీల్ తెలిపారు.

హిందూ ఫార్మసీ కళాశాలలో జూన్ 2 న జాబ్ మేళా

గుంటూరు మే 27(మనసులో మాట)జాబ్ మేళ పోస్టర్ ను విడుదల చేసిన -- నగర కమిషనర్ కె. మయూర్ అశోక్.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్నటు వంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు ఎమ్మెల్యే శ్రీ గల్లా మాధవి గారి ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన హిందూ ఫార్మసీ కళాశాల అమరావతి రోడ్, నగరాలు, వేళంగిణి నగర్, గుంటూరు నందు జరగబోవు ఉద్యోగ మేళా పోస్టర్ ను నగర కమిషనర్ కే. మయూరు అశోక్ ఊూ, నగర పాలక సంస్థ లోని తన ఛాంబర్ నందు మెగా జాబ్ మేళ పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది అని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు 30 కంపెనీల పాల్గొంటున్నాయి, మరియు 1100 ఉద్యోగ అవకాశములు ఉన్నాయన్నారు. కావున జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు ఈ జాబ్ మేళాలో లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ కొండా సంజీవరావు గారు మాట్లాడుతూ, ఈ మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు చదువు కొన్న ప్రతి ఒక్కరు ఈ జాబ్ మేళ లో పాల్గొని ఈ గొప్ప అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు ఈ కార్యకరములో ఇంకుక్స్ ఏఐ ప్రైవేట్ లిమిటెడ్, క్లౌడ్ మెల్లో టెక్నాలజీస్ ఎల్ఎల్పి, మాల్టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బుక్ ఎక్స్‌పర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రైమారియా హెల్త్ కేర్, వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విధ్యర్హతను బట్టి సుమారు 9000 -- 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు

ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-25 సం॥ల వయసు గల నిరుధ్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

19, 20, 21 డివిజన్ల పండగల సాగిన మహానాడు

కడప మే 27(మనసులో మాట) కడప నగరంలో 19,20,21 డివిజన్ల మహానాడు ను తెలుగుదేశం పార్టీ క్లస్టర్ శివశంకర్ రెడ్డి, ఇన్చార్జిల లోమడ చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ వీధులన్నీ పసుపు జెండాలతో పసుపుమయమై పండగ వాతావరణం నెలకొంది. ప్రజలందరూ వచ్చాక నాయకులు మొదట ఎన్టీఆర్ పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎల్ఈడి స్క్రీన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలు చెప్పే ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధగా విన్నారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఆదేశించిన ప్రతి పాయింట్ను తూచా తప్పక పాటిస్తామని పార్టీకి కార్యకర్తల బలమని ,ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, కష్టపడిన ప్రతి వ్యక్తికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు ఏవైనా సరే పార్టీ దగ్గరికి తెచ్చి వాటి తీర్చే దానికి ప్రయత్నించాలని వారు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నందమూరి తారక రామారావు అతి కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి వెంటనే పార్టీని అధికారంలోకి తేవడం అనేది ఒక చరిత్రని తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.

రామారావు లేకపోయి ఉంటే తెలుగువారికి ప్రపంచంలోనే గుర్తింపు ఉండేది కాదని అన్నారు. మహిళలకు యువతకు రైతులకు వృద్ధులకు పార్టీ పరంగా చేసిన మేలు ఎంతో గొప్పదని వారు కొనియాడారు. వచ్చిన ప్రతి కార్యకర్తకు ఉదయం అల్పాహారం ,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమం లో టిడిపి 19వ డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి, 21వ డివిజన్ ఐ ఫై బాబు, భూత్ ఇన్చార్జులు సుధాకర్ రెడ్డి, నరేష్, సుబ్బలక్ష్మి, గౌరీ, కృష్ణ, అనిల్, సుబ్బరాయుడు, కళ్యాణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బి ఎల్ ఓ లు ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ను ప్రాధాన్యత తీసుకొని పూర్తి చేయాలి

బి ఎల్ ఓ లు ఓటర్ల జాబితా మ్యాపింగ్ ను సీరియస్ తీసుకొని దృష్టి సారించాలి

తప్పులు లేకుండా ఓటర్ల జాబితా ను మ్యాపింగ్ చేయాలి

బి ఎల్ వోలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, తప్పులు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 26 ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలకు మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 భాగంగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ప్రాధాన్యత తీసుకొని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈ ఆర్ ఓ లు, ఎ ఈ ఆర్ లు, బి ఎల్ ఓ లు తో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ 2026 (ూ×=) పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా మ్యాపింగ్ పై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలకు మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల లిస్టు కి ప్రస్తుత ఓటర్ లిస్ట్ కి సంబంధించి ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ప్రాధాన్యత తీసుకొని రెండు వారాలలో పూర్తి చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని బిఎల్వోలు పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలు ఎలాంటి తప్పులు లేకుండా బి ఎల్ వోలు సీరియస్ గా తీసుకోవాలన్నారు. బిఎల్వోలు అందరూ ఈ ఆర్ ఓ లు దగ్గర క్రాస్ చెకింగ్ చేసుకొని ప్రక్రియ

పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ ఆర్ ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ గురించి మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ నందు జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు పాల్గొన్నారు.

చెన్నూరులో పసుపు పండగ

చెన్నూరు వీధులన్నీ పసుపు మయం

చెన్నూరు లో పండుగలా మహానాడు ఉత్సవాలు

చెన్నూరులో హోరెత్తిన తెలుగు తమ్ముళ్లతో జై టిడిపి నినాదాలు

టిడిపి జెండాను ఆవిష్కరించిన..ఎమ్మెల్యే -డాక్టర్ పాశిం సునీల్ కుమార్

గూడూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లలో వర్చువల్ మహానాడు నిర్వహణ

సీఎం చంద్రబాబు అనుభవంతోనే రాష్ట్రం అభివృద్ధితో గట్టెక్కుతుంది...
ఎమ్మెల్యే- డాక్టర్ పాశిం సునీల్ కుమార్

గూడూరు (మనసులో మాట) మే 27: నెల్లూరు జిల్లా, గూడూరు రూరల్ పరిధిలోని, చెన్నూరులో గల జీకే గార్డెన్స్ లో నభూతో..

నాభవిష్యత్ అన్నట్లుగా పసుపు మయంగా మారిపోయింది. చెన్నూరు లోని విధులన్నీ, పసుపు తోరణాలు, పసుపు జెండాలతో, ఫ్లెక్సీలతో నిండిపోయి ఒక అద్భుతమైన పసుపు పండుగను తలపిస్తుండుగా గూడూరు శాసనసభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా చెన్నూరుకు విచ్చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ టిడిపి జెండాను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహానాడు వేడుకలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ మహానాడు వేడుకలలో దివి పాలెం లోని గాంధీనగర్ , నెల్లటూరు, మరియు చెన్నూరు గ్రామాలలోని వివిధ క్లస్టర్లలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ మహానాడు వేడుకలలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ పురుడు పోసిన టిడిపి ఈ 44 ఏళ్ల మహోన్నత మహానాడు వేడుకలను, నాయకులు, కార్యకర్తలు, మహిళలు నిర్వహిస్తున్నారు.పశ్చిమాసియా యుద్ధం వల్ల ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరతపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు, ఏపీ చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధ్యతాయుతమైన నాయకుడిగా తక్షణమే, నెల్లూరు భౌతిక మహానాడు రద్దుచేసి, వర్చువల్ గా నిర్వహించాలని అసాధారణమైన నిర్ణయం తీసుకున్నారు.గత ప్రభుత్వం తీవ్ర సంక్షంబంలోకి నెట్టి, నిధులు దారి మల్లించి, వ్యవస్థలన్నీ సర్వనాశనం చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చక్కదిద్దుతున్నారని. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ అలు పెరగని శ్రమతో దేశానికి తీసుకవచ్చిన వచ్చిన పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం ఆంధ్ర రాష్ట్రానికి రాబట్టి గలిగారని, పరిశ్రమలు రావడం వల్ల 15 లక్షల మందికి నిరుద్యోగులకు ఉపాధి దొరికి, రాష్ట్ర ఆర్థిక ప్రగతి స్థితి మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీనియర్ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి,గూడూరు 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు టిడిపి నాయకులు మట్టం మురళి, ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, చెన్నురు చేనేత సంఘం అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, డివిఎంసీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, గూడూరు డివిఎంసీ డివిజన్ సభ్యులు రావూరు సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లసరి శ్రీనివాసులు రెడ్డి, చెన్నూరు మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అల్లం కృష్ణయ్య, మల్లి శ్యామల, చెన్నూరు అంకమ్మ, కుందకూరు మౌనిక, గోవింధు రాజేంద్ర, హరీష్, చెన్నూరు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సేవే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

-- మహానాడులో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు వేదికపై "పేదల సేవలో" అనే కీలక తీర్మానం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉ టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... పేదల సేవ కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతాన్ని నినాదంగా కాకుండా జీవన విధానంగా మార్చుకున్న నేత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకుల ఆలోచనలే పార్టీకి బలమని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం మాత్రమే కాదు, సమాజంలో "పేదవాడు" అనే పదమే లేకుండా చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని గళ్ళా మాధవి అన్నారు. విలువలు, త్యాగాలు, సామాజిక బాధ్యతలకు నిలయంగా టీడీపీ నిలిచిందని చెప్పారు. ప్రజల సాధికారత, తెలుగు జాతి ఆత్మగౌరవ పరిరక్షణ దిశగా పార్టీ నాయకత్వం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.

గుంటూరు పశ్చిమలో మహానాడును 12 క్లస్టర్లలో నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో తొలి రోజు ఘనంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో మహానాడు ప్రత్యక్ష ప్రసార వీక్షణ ఏర్పాట్లు చేసి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో పెద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు భోజనాలతో పాటు మజ్జిగ పంపిణీ చేసి ప్రత్యేక ఆతిథ్యం అందించారు. వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని చేసిన ఈ ఏర్పాట్లు కార్యకర్తలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సంపత్ నగర్, పట్టాభిపురం షాదిఖానా, నిమ్మల గార్డెన్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మహానాడు వీక్షణ కేంద్రాలను సందర్శించారు. అక్కడ పార్టీ శ్రేణులతో కలిసి మహానాడు కార్యక్రమాలను వీక్షించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా మహానాడు నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ అత్యంత జాగ్రత్తతో ప్రతి ఓటును మ్యాపింగ్ చేయించాలి !

- **SIR కార్యక్రమంలో ఒక్కసారి ఓటులి తొలగింపునకు గురి అయితే తిరిగి చేర్చుకోవడం.**
- **ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు విజ్ఞప్తి.**
- **ప్రభుత్వం నియమించిన బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలి-**
- **పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ లిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

పల్నాడు నరసరావుపేట. మే 27 బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు నరసరా వుపేట రూరల్ మండలం బూతు ఏజెంట్లకు మరియు నాయకులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ూ×= కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.....

2025 ఓటర్ లిస్టు మరియు మ్యాపింగ్ లిస్టును కూడా ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ కి అందజేయడం జరుగుతుందని, ఈ ూ×= కార్యక్రమాన్ని దయచేసి ఎవరూ కూడా అశ్రద్ధ చేయదని దీనికి తప్పనిసరిగా టైం కేటాయించాలని బూత్ లెవెల్ ఏజెంట్లను మరియు నాయకులను కోరారు. జూన్ 14 నుంచి జూలై 14 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, బి ఎల్ ఓ లకు పూర్తి అధికారాలు ఉంటాయని, వారికి సహకరించి, మన ఓట్లు పోకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లదని అని తెలియజేస్తూ, జనరల్ ఎలక్షన్ల కాకుండా పంచాయతీ ఎన్నికలు కూడా ఈ ఓటర్ లిస్టు తోటే జరుగుతాయని, ఒక్క ఓటు తో పంచాయతీలు ఓడిపోయే అవకాశం ఉంటుంది, కాబట్టి ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండి, ఒక్క ఓటు కు కూడా ప్రాధాన్యత ఇచ్చి చాలా సీరియస్ గా మన ఓట్లు పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు నాయకులదని ఈ సర్ కార్యక్రమంలో ఓటు పోతే తెచ్చుకోవడం ఎవరి వల్ల కాదని, వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో 97 లక్షల ఓట్లు ఈ సర్ కార్యక్రమంలో తొలగించడం జరిగిందని, 30 లక్షల ఓట్ల తేడాతో మమతా బెనర్జీ గారు అధికారం కోల్పోయారని, 27 లక్షల మంది ఓటర్లు ఉన్నారని సుప్రీంకోర్టుకు తెలియజేసిన ప్పటికీ, ఎలక్షన్ అయిపోయిన తర్వాత చూద్దామని సుప్రీంకోర్టు తెలియజేసింది, అని అందువల్ల ఈ కార్యక్రమాన్ని చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఈ సర్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి లిస్టును బూత్ లెవెల్ ఏజెంట్లకు పార్టీ కార్యాలయం ద్వారా అందజేయడం జరుగుతుందని, మ్యాపింగ్ లిస్టులో తల్లిదండ్రులు ఉంటే వారి అత్తమామలు కానీ ,బాబాయి పిన్నిలు గాని, వాళ్ళ సోదరీమణులు గాని వీళ్ళందర్నీ వీరు ఎక్కడ ఉంటున్నారో తెలుసుకొని బూత్ లెవెల్ ఆఫీసర్లకు తెలియజేసి వీరిని మ్యాపింగ్ లిస్టులోకి తీసుకురావాలి అని ,ఈ రకంగా మ్యాపింగ్ చేయడం వల్ల ప్రూఫ్ లు సబ్మిట్ చేసే భారం తగ్గిపోతుందని , బూతు లెవెల్ అధికారులు అందరూ సహకరిస్తారని, కొన్నిచోట్ల ఎవరైనా ఇబ్బందులు పెడితే మేము మాట్లాడతామని అన్ మ్యాపింగ్ లిస్టులో ఓటర్లను మ్యాపింగ్ లోకి తీసుకువచ్చే కార్యక్రమం రేపు నాలుగో తారీఖు దాకా టైం ఉందని, కాబట్టి ఈ పది రోజుల్లో తప్పనిసరిగా మ్యాపింగ్ కానీ ఓటర్లను మ్యాపింగ్ లిస్టులోకి తీసుకొని రావాలని, అనంతరం జూన్ 14 నుంచి జూలై 14 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ,తప్పనిసరిగా బూతులు ఏజెంట్లు అందరూ తగిన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమాన్ని సక్రమంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

శోభాయానమానంగా రోడ్డు కూడళ్ళ ఆధునీకరణకు శ్రీకారం

గుంటూరు మే27పట్టణంలో సుందరమైన, సురక్షితమైన కూడళ్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సి.యం.సాయి కాంత్ వర్మ జిఎంసి అధికారులను ఆదేశించారు. నగరంలోని రహదారులు, కూడళ్లను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎంసి విభాగాధిపతులు, అధికారులతో సమీక్షించారు. తొలుత ఏపియుఐఏఎంఎల్ ప్రతినిధులు రూపొందించిన ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కి నగర కమిషనర్ హిందూ కాలేజీ కూడలి, బి.ఆర్ నాయుడు, కలెక్టర్ కార్యాలయం కూడలి, మూడు బొమ్మల జంక్షన్, చుట్టుగుంట జంక్షన్, మెడికల్ క్లబ్ జంక్షన్ సుందరీకరణ., వి.ఐ.పి రహదారిలో ల్యాండ్ స్కాపింగ్ తదితర అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో పక్కాగా నిర్దేశిత నిబంధనలు పాటించాలని ఆదేశించారు. రహదారి నిర్మాణం జరిగిన తర్వాత కనీసం రెండు సంవత్సరాల వరకు వాటిని తవ్వరాదని స్పష్టం చేశారు. కేబుల్ లు వంటివి వేయుటకు కొన్ని సంస్థలకు అవసరం ఉంటుందని, ఆయా సంస్థలతో ముందుగానే సమావేశం నిర్వహించి తెలియజేయాలని, వారి అవసరాలు సమర్పించాలని సూచించారు. నగర పాలక సంస్థ చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్ లు వేయడం, సి.సి కెమెరాలు ఏర్పాటు వంటి వాటిని కూడా చేపట్టరాదని, ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

పట్టణంలోని జంక్షన్ల వద్ద ఎక్కడా తీగలు వేలాడుతూ కనిపించరాదని అన్నారు. జంక్షన్ ల వద్ద టేబుల్ టాప్ లు పక్కగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు అనువుగా జంక్షన్ లు ఉండాలని, హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయు స్థలం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయు స్థలం శాస్త్రీయంగా ఉండాలని ఆదేశించారు. జంక్షన్ వద్ద ఫౌంటైన్ లు ఏర్పాటు చేయాలని వాటికి కావలసిన సామర్థ్యం గల పరికరాలు పెట్టాలని, ప్రతి చోటా ఆకర్షణీయంగా ఉండాలని స్పష్టం చేశారు. జంక్షన్ ల వద్ద సూచిక బోర్డులు పక్కాగా ఉండాలని,

వాటికి వెళ్ళే మార్గాలలో కాబుల్ స్టోన్ పెట్టాలని ఆదేశించారు. జంక్షన్ లు, మీడియన్ లు, రహదారులలో ఏర్పాటు చేసే విద్యుత్ దీపాలు సైతం శాస్త్రీయంగా ఉండాలని అన్నారు. వీధుల నుండి రహదారులకు అనుసంధానం అయ్యే రహదారులకు కూడా టేబుల్ టాప్ లు పక్కాగా ఉండా